సంపుటము XII
సం· I

13 మార్చి, 1991
బుధవారము
(శక సం· 1912,
ఫాల్గుణం-22)·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

సంతాప ప్రతిపాదనలు

| | | పేజి· నెం |
|---|---|---|
| 1· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి మృతిపట్ల సంతాపము·" | 1 |
| 2· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు మృతిపట్ల సంతాపము·" | 16 |
| 3· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ దివి కొండయ్య చౌదరి మృతిపట్ల సంతాపము" | 22 |
| 4· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎ· మహిపాల్‌రెడ్డి మృతిపట్ల సంతాపము·" | 26 |
| 5· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి జె· ఈశ్వరీబాయి మృతిపట్ల సంతాపము·" | 32 |
| 6· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎన్·వి· జగన్నాథం మృతిపట్ల సంతాపము·" | 45 |
| 7· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అమృతలాల్ శుక్లా మృతిపట్ల సంతాపము·" | 45 |
| 8· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కోట ధనరాజు మృతిపట్ల సంతాపము·" | 46 |
| 9· | "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పేట రామారావు మృతిపట్ల సంతాపము·" | 46 |

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది·
1991

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | .. .. .. |
| ఉపసభాపతి | : | శ్రీ ఏ. ధర్మారావు |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| ఉపకార్యదర్శులు | : | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : | శ్రీ ఏ. పద్మనాభన్ |
| | : | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ వి.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ బి. శ్రీనివాసులు |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఏ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎన్. స్కైలాస్ |
| | : | శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ పి. మల్లికార్జున సింగ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(నాల్గవ సమావేశము: మొదటి రోజు)

---

బుధవారం, 13 మార్చి, 1991

---

(సభ సాయంత్రం 4.00 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సంతాప ప్రతిపాదనలు

### (1) శ్రీ మాగంటి రవీంధ్రనాథ్ చౌదరిగారి మృతిపట్ల సంతాపము

**Mr. Deputy Speaker:-** The House will now take up the Condolence Motions.

**The Chief Minister (*Sri N. Janardhana Reddy:-** Sir, I move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Maganti Ravindranath Chowdary, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

**Mr. Deputy Speaker:-** Motion moved.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, శ్రీ మాగంటి రవీంధ్రనాథ్ చౌదరిగారు ఈ సభలో సభ్యులు. తమకు తెలుసు. గత మంత్రివర్గంలో నాకు సహచరులు, ఇప్పుడూ నా మంత్రివర్గంలో సహచరులు అయినటువంటి మిత్రులు శ్రీ మాగంటి రవీంధ్రనాథ్ చౌదరిగారి మరణంపట్ల వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించవలసి రావడం దురదృష్టకరమని మనవి చేస్తున్నాను. ఆయన నా మంత్రివర్గంలో సహజమైన సహచరుడు. ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ఈ పార్టీలో ఆయనకు ఆ స్థానం ఉంది. ఆయన జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు భారతదేశంలో ఆదర్శమైనటువంటి జిల్లా ప్రజాపరిషత్ తీర్చిదిద్ది ఆనాటి ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీగారి

---

*An asterisk before the name indicates confirmation by the Member.

నుంచి దేశ స్థాయిలో బహుమతి స్వీకరించడం జరిగింది. యదార్థాన్ని చెప్పాలంటే ఆయన అజాత శత్రువు. అందరి మన్ననలను పొందినటువంటి వ్యక్తి. ఆయన దెందులూరు నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికై డాక్టరు చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో, నేను ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వంలో మంత్రి పదవులు అలంకరించారు. వారి తండ్రి కీర్తిశేషులు శ్రీ సీతారామదాస్‌గారు జిల్లాపరిషత్ అధ్యక్షునిగా, స్వాతంత్ర్య పోరాట వ్యక్తిగా గొప్ప కీర్తిని గడించారు. శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు తండ్రిని మించిన తనయుడనిపించుకున్నారు. ఆయన 55వ సంవత్సరంలో మరణించారు. ఆయన జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తీవ్రమైన హృద్రోగానికి గురై మద్రాసులోని అపోలో హాస్పిటలులో అడ్మిట్ అయినారు నేను అప్పుడు వెళ్ళి చూడడం జరిగింది. ఆయన అక్కడ ఆపరేషను చేయించుకున్న తరువాత ఆయన యొక్క నిత్య కృత్యాలకు ఏ విధంగాను అడ్డురాని విధంగా ప్రవర్తించే వారు.. ఆయన ఎంతో సౌమ్యుడు. తనకు చెడ్డ అని తోచిన విషయంతో ఎంతో నిర్మొగమాటంగా మాట్లాడేవారు. తనకు అది మంచిది కాదని తోచినప్పుడు ఏనాడూ ఆయన కాంప్రమైజు కాలేదు, ఆవేశంతో ఉద్రేకలూగిపోయేవాడు. ఆయన మరణానికి కొన్ని రోజులు ముందుగా తిరిగి రెండవ మారు హృద్రోగానికి గురై హైదరాబాదులోని అపోలో హాస్పిటలులో చేరినప్పుడు నేను అక్కడకు వెళితే డాక్టర్సు నాకు చెప్పారు. ఆయనకు గుండెలో 80 శాతం పాడైందని చెప్పారు. తిరిగి ఆయన పొగత్రాగడం జరిగినా, ఆవేశాలకు గురి అయినా చాలా ప్రమాదం అని చెప్పారు. అయినా ఆయన అవి లెక్కచేసేవాడు కాదు. ఆయన నాకు ఎప్పుడూ చెబుతూ ఉండేవాడు. పంచాయతీ రాజ్‌శాఖ అంటే తనకు ఇష్టమని చెప్పేవారు. అందుకని నా మంత్రివర్గంలో ఆయనకు పంచాయతీరాజ్ శాఖను కేటాయించడం జరిగింది. ఆఖరుగా ప్రమాణ స్వీకారం తరువాత వేదిక నుంచి దిగిపోతూ నా చెవిలో అన్న మాట గుర్తు ఉంది. మీరు ముఖ్యమంత్రిగా మొదట ఏలూరు రావాలని చెప్పారు. ఆయన అటువంటి అభిమానంగల మిత్రుడు. ఆయన కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మ. వారు దేవాదాయ శాఖ మంత్రిగా కాని కమర్షియల్ టాక్సెస్ శాఖ మంత్రిగా కాని ఈ సభలో వ్యవహరించిన తీరు మీకు తెలుసు. ఆయనకు ఏ శాఖ ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహించగలనని నిరూపించుకున్నటువంటి వ్యక్తి. వారి మరణం వారి కుటుంబానికే కాకుండా, వారి జిల్లాకే కాకుండా, రాష్ట్రానికి, నా క్యాబినెట్‌కు తీరని లోటు అని మనవి చేస్తున్నాను. వారి కుటుంబానికి మీ అందరితోపాటు నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతికలగాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకొంటున్నాను

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి మృతిపట్ల సంతాపము.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- అధ్యక్షా, గౌరవనీయులు, సహృదయులు, మిత్రులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారి నిర్యాణం ఆకస్మికంగా వారి కుటుంబానికి సంభవించినటువంటి తీరని లోటు మమ్మల్ని ఎంతో దిగ్భ్రాంతి పరిచింది. తమకు తెలుసు. మన రాష్ట్రంలో కొత్త మంత్రివర్గం నిర్మితమైన రోజు అదే. ఆనాడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఎంతో ఉత్సాహంతో రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనేటటువంటి ఉద్వేగంతో ఉర్రూతలూగినటువంటి ఒక రాజకీయ స్రష్ట ఎవరూ ఊహించకూండా ఈ విధంగా ఆకస్మిక మరణం పాలు అవడం రాజకీయ విధానాలకే లోటు అని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా వారు పశ్చిమగోదావరి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులుగా నిర్వహించినటువంటి పాత్ర అందరికీ తెలిసినదే. రాజకీయ విజ్ఞత కలిగినటువంటి శాసన సభ్యునిగా, మంత్రి పుంగవులుగా ఏ ప్రలోభాలకు లోనుకాకుండా ఏ విధంగా వారు ప్రజలకు సహాయ భూతులైనారో ఆనాడు ఆ మరణ వార్త విన్న వెంటనే వారి ఇంటి చుట్టూ గుమికూడిన అశేష ప్రజానీకమే దానికి సాక్ష్యమని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా కలిగిన కుటుంబంలో, రాజకీయాలకు, సేవాతత్పరితకు అంకితమైనటువంటి కుటుంబంలో జన్మించి రాజకీయాలలో నైతిక విలువలు ఉండాలి అనేటటువంటి సద్భావంతో, సహృదయంతో ప పేద ప్రజలకు ఎంతో ఉదాత్తంగా సేవచేశారని నేను వారిని ప్రస్తుతిస్తున్నాను. అంతేగాకుండా రాజకీయాలకు అతీతులుగా ఎవరైనా కావాలని అడిగితే ఆ ఇచ్చే చేతికి ఎముకలేని విధంగా ఎంతో ఉదారతతో ఇచ్చే మహనీయులుగా ఆయన అందరికీ పరిచితులైనారు. అందరిచేత వారు ఆ విధంగా ప్రశంసలు అందుకున్నారని మనవిచేస్తున్నాను. వారు పోవడం, నిజంగా ఒక మంచి ఉత్సాహవంతులైనటువంటి రాజకీయవేత్తను పోగొట్టుకున్న రోజు మన రాష్ట్ర రాజకీయానికి సంభవించిందని మా బాధను వ్యక్తపరుస్తున్నాను. మేము తెలుగుదేశము పార్టీ వారము అయినప్పటికీ, వారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ కూడ యిక్కడికి రాగానే ఎంతో ఉదాత్తతతో, గౌరవభావంతో నమస్కారము అని చెప్పేవారు. వారు నిర్దుష్టమైనటువంటి విధానం కలిగిన నిర్మోహమాటమైన వ్యక్తి అని ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నాను. గౌరవభావం, మానవత్వం, నైతిక విలువలు రాజకీయాలకు అతీతం. ఎవరు ఏ పార్టీకి చెందినప్పటికి కూడ, ఎవరైతే నిర్దుష్టమైనటువంటి నడవడికతో, సత్ప్రవర్తనతో, శీలంతో ఆరాధ్యులై ఉంటారో, వారందరు కూడ గౌరవించదగ్గ వ్యక్తులు. తాను ఫలానా పార్టీకి చెందిన వాడినని ఏ మాత్రము మోహమాటం లేకుండా నిర్దుష్టంగా తన వ్యక్తిత్వాన్ని వ్యక్తంచేసే రాజకీయ స్రష్ట వారిలో చూడ గలిగాను అని మనవి చేస్తున్నాను. పోతే ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారి పార్టీకి

పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక వెన్నెముకలాంటి వ్యక్తిని పోగొట్టుకున్నందుకు వారిపట్ల కూడ నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. కాబట్టి యిటువంటి ఉదారమైనటువంటి యువకుడు ఆకస్మికంగా కన్నుమూయవలసి వచ్చినందుకు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, భగవంతుడు వారి ఆత్మకు పూర్తి శాంతిని చేకూర్చాలని, వారి ఆదర్శం, వారి ఉత్సాహం, రాజకీయ విజ్ఞత విస్పష్టమైనటువంటివి, అందరి హృదయాలలో మెదులుతుంటాయని హృదయపూర్వకంగా ఆశిస్తూ, మా తెలుగుదేశము పార్టీ తరఫున మరొకసారి శ్రద్ధాంజలి అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):-అధ్యక్షా, మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు నాకు చిరపరిచితులు. ఆయన శాసన సభ్యుడు కాకముందు, మంత్రి కాకముందు కూడ పార్టీలు వేరు అయినా సరే, చాలా చనువుగా స్నేహశీలతతో తన అభిప్రాయాలను చెప్పి యితరులతో మంచిగా ఉండే లక్షణం కలిగిన రవీంద్రనాథ్ చౌదరిగారి మరణం అందరికి బాధను కలిగించింది. ఇప్పుడు జానార్దనరెడ్డిగారు చెప్పినట్లు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం తరువాత కొద్ది సేపటికే ఆయన మరణించారు. ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నాను, సంతాప సభలో కూడ పాల్గొన్నాను ఏలూరులో. ఆయన జీవించి ఉన్నంత కాలం తన పార్టీకి న్యాయం చేస్తూనే, యితర పార్టీల మన్ననలను పొందడానికి ప్రయత్నం చేసిన వ్యక్తి. నాతో ఎప్పుడూ అంటూ ఉండేవాడు. నాగేశ్వరరావుగారు, ఏదో యం.యల్.ఎ. అయ్యాను, మంత్రి కూడ అయ్యాను, ఏదో సరదాగా చేసే మంత్రి కావాలి, మరీ బరువు బాధ్యతలు ఉండకూడదు, నాకు అలవాటు అయిన శాఖ పంచాయతీరాజ్, అది చేసి ఆనందించాలని ఉందని అనేక సందర్భాలలో నాతో చెబుతూ వచ్చారు. చివరకు ఆయన కోరిక నెరవేరి ఆ శాఖ ద్వారా ప్రజలకు సహాయం చేసేటటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఆయనకు దొరకలేదు. యాదృచ్ఛికం అయినా ఘటనలు ఘటనలే. మనుష్యులు చనిపోతూ ఉంటారు. కాని కొంత మంది అందరి మనస్సులలో నిలబడిపోవడానికి ప్రయత్నంచేసే ప్రవర్తన కలిగి ఉంటారు. ఆ కోవకు చెందిన రవీంద్రనాథ్ చౌదరిగారి మరణం మనందరికి తీవ్ర మనస్తాపాన్ని కలగజేస్తున్నది. అయినా వాస్తవాన్ని అంగీకరించాలి. నేను స్వయంగా ఏలూరు వెళ్లి వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశాను. ఈ సభద్వారా ముఖ్యమంత్రిగారు పెట్టినటువంటి తీర్మానములో భాగం పంచుకుంటున్నాను. నా పార్టీ తరఫున వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(నాల్గవ సమావేశము - మొదటి రోజు)

---

బుధవారం, 13 మార్చి, 1991

---

(సభ సాయంత్రం 4.00 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సంతాప ప్రతిపాదనలు

### (1) శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారి మృతిపట్ల సంతాపము

**Mr. Deputy Speaker:-** The House will now take up the Condolence Motions.

**The Chief Minister (Sri N. Janardhana Reddy:-** Sir, I move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Maganti Ravindranath Chowdary, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

**Mr. Deputy Speaker:-** Motion moved.

శ్రీ ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు ఈ సభలో సభ్యులు. తమకు తెలుసు. గత మంత్రివర్గంలో నాకు సహచరులు, ఇప్పుడూ నా మంత్రి వర్గంలో సహచరులు అయినటువంటి మిత్రులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారి మరణంపట్ల వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించవలసి రావడం దురదృష్టకరమని మనవి చేస్తున్నాను. ఆయన నా మంత్రివర్గంలో సహజమైన సహచరుడు. ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ఈ పార్టీలో ఆయనకు ఆ స్థానం ఉంది ఆయన జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు భారతదేశంలో ఆదర్శమైనటువంటి జిల్లా ప్రజాపరిషత్ తీర్చిదిద్ది ఆనాటి ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీగారి

---

*An asterisk before the name indicates confirmation by the Member.

నుంచి దేశ స్థాయిలో బహుమతి స్వీకరించడం జరిగింది. యదార్థాన్ని చెప్పాలంటే ఆయన అజాత శత్రువు. అందరి మన్ననలను పొందినటువంటి వ్యక్తి. ఆయన దెందులూరు నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికై డాక్టరు చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో, నేను ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వంలో మంత్రి పదవులు అలంకరించారు. వారి తండ్రి కీర్తిశేషులు శ్రీ సీతారామదాస్‌గారు జిల్లాపరిషత్ అధ్యక్షునిగా, స్వాతంత్ర్య పోరాట వ్యక్తిగా గొప్ప కీర్తిని గడించారు. శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు తండ్రిని మించిన తనయుడనిపించుకున్నారు. ఆయన 55వ సంవత్సరంలో మరణించారు. ఆయన జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్‌గా ఉన్నప్పుడు తీవ్రమైన హృద్రోగానికి గురై మద్రాసులోని అపోలో హాస్పిటలులో అడ్మిట్ అయినారు. నేను అప్పుడు వెళ్ళి చూడడం జరిగింది. ఆయన అక్కడ ఆపరేషను చేయించుకున్న తరువాత ఆయన యొక్క నిత్య కృత్యాలకు ఏ విధంగాను అడ్డురాని విధంగా ప్రవర్తించే వారు. ఆయన ఎంతో సౌమ్యుడు. తనకు చెడ్డ అని తోచిన విషయంతో ఎంతో నిర్మొగమాటంగా మాట్లాడేవారు. తనకు అది మంచిది కాదని తోచినప్పుడు ఏనాడూ ఆయన కాంప్రమైజు కాలేదు, ఆవేశంతో ఉర్రూతలూగిపోయేవాడు. ఆయన మరణానికి కొన్ని రోజులు ముందుగా తిరిగి రెండవ మారు హృద్రోగానికి గురై హైదరాబాదులోని అపోలో హాస్పిటలులో చేరినప్పుడు నేను అక్కడకు వెళితే డాక్టర్లు నాకు చెప్పారు. ఆయనకు గుండెలో 80 శాతం పాడైందని చెప్పారు. తిరిగి ఆయన పొగత్రాగడం జరిగినా, ఆవేశాలకు గురి అయినా చాలా ప్రమాదం అని చెప్పారు. అయినా ఆయన అవి లెక్కచేసేవాడు కాదు. ఆయన నాకు ఎప్పుడూ చెబుతూ ఉండేవాడు. పంచాయతీ రాజ్‌శాఖ అంటే తనకు ఇష్టమని చెప్పేవారు. అందుకని నా మంత్రివర్గంలో ఆయనకు పంచాయతీరాజ్ శాఖను కేటాయించడం జరిగింది. ఆఖరుగా ప్రమాణ స్వీకారం తరువాత వేదిక నుంచి దిగిపోతూ నా చెవిలో అన్న మాట గుర్తు ఉంది. మీరు ముఖ్యమంత్రిగా మొదట ఏలూరు రావాలని చెప్పారు. ఆయన అటువంటి అభిమానంగల మిత్రుడు. ఆయన కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మ. వారు దేవాదాయ శాఖ మంత్రిగా కాని కమర్షియల్ టాక్సెస్ శాఖ మంత్రిగా కాని ఈ సభలో వ్యవహరించిన తీరు మీకు తెలుసు. ఆయనకు ఏ శాఖ ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహించగలనని నిరూపించుకున్నటువంటి వ్యక్తి. వారి మరణం వారి కుటుంబానికే కాకుండా, వారి జిల్లాకే కాకుండా, రాష్ట్రానికీ, నా క్యాబినెట్‌కు తీరని లోటు అని మనవి చేస్తున్నాను. వారి కుటుంబానికి మీ అందరితోపాటు నా సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతికలగాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మాగంటి రవీంద్రనాధ్ చౌదరి
మృతిపట్ల సంతాపము.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- అధ్యక్షా, గౌరవనీయులు, సహృదయులు, మిత్రులు శ్రీ మాగంటి రవీంద్రనాధ్ చౌదరిగారి నిర్యాణం ఆకస్మికంగా వారి కుటుంబానికి సంభవించినటువంటి తీరని లోటు మమ్మల్లను ఎంతో దిగ్భ్రాంతి పరిచింది. తమకు తెలుసు. మన రాష్ట్రంలో కొత్త మంత్రివర్గం నిర్మితమైన రోజు అదే. ఆనాడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఎంతో ఉత్సాహంతో రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనేటటువంటి ఉద్వేగంతో ఉర్రూతలూగినటువంటి ఒక రాజకీయ స్రష్ట ఎవరూ ఊహించకూండా ఈ విధంగా ఆకస్మిక మరణం పాలు అవడం రాజకీయ విధానాలకే లోటు అని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా వారు పశ్చిమగోదావరి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులుగా నిర్వహించినటువంటి పాత్ర అందరికీ తెలిసినదే. రాజకీయ విజ్ఞత కలిగినటువంటి శాసన సభ్యునిగా, మంత్రి పుంగవులుగా ఏ ప్రలోభాలకు లోనుకాకుండా ఏ విధంగా వారు ప్రజలకు సహాయ భూతులైనారో ఆనాడు ఆ మరణ వార్త విన్న వెంటనే వారి ఇంటి చుట్టూ గుమికూడిన అశేష ప్రజానీకమే దానికి సాక్ష్యమని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా కలిగిన కుటుంబంలో, రాజకీయాలకు, సేవాతత్పరతకు అంకితమైనటు వంటి కుటుంబంలో జన్మించి రాజకీయాలలో నైతిక విలువలు ఉండాలి అనేటటువంటి సద్భావంతో, సహృదయంతో ఏ పేద ప్రజలకు ఎంతో ఉదాత్తంగా సేవచేశారని నేను వారిని ప్రస్తుతిస్తున్నాను. అంతేగాకుండా రాజకీయాలకు అతీతులుగా ఎవరైనా కావాలని అడిగితే ఆ ఇచ్చే చేతికి ఎముకలేని విధంగా ఎంతో ఉదారతతో ఇచ్చే మహనీయులుగా ఆయన అందరికీ పరిచితులైనారు. అందరిచేత వారు ఆ విధంగా ప్రశంసలు అందు కున్నారని మనవిచేస్తున్నాను. వారు పోవడం, నిజంగా ఒక మంచి ఉత్సాహవంతులైనటువంటి రాజకీయవేత్తను పోగొట్టు కున్న రోజు మన రాష్ట్ర రాజకీయానికి సంభవించిందని మా బాధను వ్యక్తపరుస్తున్నాను. మేము తెలుగుదేశము పార్టీ వారము అయినప్పటికీ, వారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ కూడ యిక్కడికి రాగానే ఎంతో ఉదాత్తతతో, గౌరవభావంతో నమస్కారము అనీ చెప్పేవారు. వారు నిర్దుష్టమైనటువంటి విధానం కలిగిన నిర్మోహమాటమైన వ్యక్తి అనీ ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నాను. గౌరవభావం, మానవత్వం, నైతిక విలువలు రాజకీయాలకు అతీతం. ఎవరు ఏ పార్టీకి చెందినప్పటికి కూడ, ఎవరైతే నిర్దుష్టమైనటువంటి నడవడికతో, సత్ప్రవర్తనతో, శీలంతో ఆరాధ్యులై ఉంటారో, వారందరు కూడ గౌరవించదగ్గ వ్యక్తులు. తాను ఫలానా పార్టీకి చెందిన వాడినని ఏ మాత్రము మోహమాటం లేకుండా నిర్దుష్టంగా తన వ్యక్తిత్వాన్ని వ్యక్తంచేసే రాజకీయ స్రష్ట వారిలో చూడ గలిగాను అని మనవి చేస్తున్నాను. పోతే ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారి పార్టీకి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి మృతిపట్ల సంతాపము.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక వెన్నెముకలాంటి వ్యక్తిని పోగొట్టుకున్నందుకు వారిపట్ల కూడ నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. కాబట్టి యిటువంటి ఉదారమైనటువంటి యువకుడు ఆకస్మికంగా కన్నుమూయవలసి వచ్చినందుకు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, భగవంతుడు వారి ఆత్మకు పూర్తి శాంతిని చేకూర్చాలని, వారి ఆదర్శం, వారి ఉత్సాహం, రాజకీయ విజ్ఞత విస్పష్టమైనటువంటివి, అందరి హృదయాలలో మెదులుతుంటాయని హృదయపూర్వకంగా ఆశిస్తూ, మా తెలుగుదేశము పార్టీ తరఫున మరొకసారి శ్రద్ధాంజలి అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):-అధ్యక్షా, మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు నాకు చిరపరిచితులు. ఆయన శాసన సభ్యుడు కాకముందు, మంత్రి కాకముందు కూడ పార్టీలు వేరు అయినా సరే, చాలా చనువుగా స్నేహశీలతతో తన అభిప్రాయాలను చెప్పి యితరులతో మంచిగా ఉండే లక్షణం కలిగిన రవీంద్రనాథ్ చౌదరిగారి మరణం అందరికి బాధను కలిగించింది. ఇప్పుడు జానార్దనరెడ్డిగారు చెప్పినట్లు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం తరువాత కొద్ది సేపటికే ఆయన మరణించారు. ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నాను, సంతాప సభలో కూడ పాల్గొన్నాను ఏలూరులో. ఆయన జీవించి ఉన్నంత కాలం తన పార్టీకి న్యాయం చేస్తూనే, యితర పార్టీల మన్ననలను పొందడానికి ప్రయత్నం చేసిన వ్యక్తి. నాతో ఎప్పుడూ అంటూ ఉండేవాడు. నాగేశ్వరరావుగారు, ఏదో యం.యల్.ఎ. అయ్యాను, మంత్రి కూడ అయ్యాను, ఏదో సరదాగా చేసే మంత్రి కావాలి, మరీ బరువు బాధ్యతలు ఉండకూడదు, నాకు అలవాటు అయిన శాఖ పంచాయతీరాజ్, అది చేసి ఆనందించాలని ఉందని అనేక సందర్భాలలో నాతో చెబుతూ వచ్చారు. చివరకు ఆయన కోరిక నెరవేరి ఆ శాఖ ద్వారా ప్రజలకు సహాయం చేసేటటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఆయనకు దొరకలేదు. యాదృచ్ఛికం అయినా మరణాలు ఘటనలే. మనుష్యులు చనిపోతూ ఉంటారు. కాని కొంత మంది అందరి మనస్సులలో నిలబడిపోవడానికి ప్రయత్నంచేసే ప్రవర్తన కలిగి ఉంటారు. ఆ కోవకు చెందిన రవీంద్రనాథ్ చౌదరిగారి మరణం మనందరికి తీవ్ర మనస్తాపాన్ని కలగజేస్తున్నది. అయినా వాస్తవాన్ని అంగీకరించాలి. నేను స్వయంగా ఏలూరు వెళ్ళి వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశాను. ఈ సభద్వారా ముఖ్యమంత్రిగారు పెట్టినటువంటి తీర్మానములో భాగం పంచుకుంటున్నాను. నా పార్టీ తరఫున వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు 
శ్రీ మాగంటి రవీంద్రనాధ్ చౌదరి
మృతిపట్ల సంతాపము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):-అధ్యక్షా, మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు, మంత్రిగా ప్రమాణ స్వీకారము చేసిన కొద్ది వ్యవధిలోనే మరణించడం చాలా విచారకరము. ఆయన జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్‌గా, మంత్రిగా కాకపూర్వమే, గత 15 సంవత్సరాలుగా ఆయనతో నాకు పరిచయం ఉంది. ముఖ్య మంత్రిగారు చెప్పినట్లుగా తన రాజకీయమైనటువంటి ప్రత్యేకతను కాపాడుకుంటూ అజాతశత్రువుగా వ్యవహరించిన వ్యక్తి. ఏ ఒక్కరితో కూడ ఆవేశపూరితంగా గాని లేకపోతే కోపం వస్తే కక్షతోగానీ వ్యవహరించే పద్ధతి లేకుండా, దానిని అంతవరకే పరిమితంచేసి మరిచిపోయి, పది మందితో కలసిమెలసి ఉండే స్వభావం కలిగిన వ్యక్తి ఆయన. జనార్ధనరెడ్డిగారి మంత్రి వర్గములో సభ్యులుగా చేరక ముందు ఆయన అపొలో హాస్పిటల్‌లో ఉన్నప్పుడు నేను వెళ్లి చూచి వచ్చాను. మీరు జాగ్రత్త తీసుకోవాలి అని చెప్పాను. అప్పటికే వారి మిత్రులు బంధువులు అనేక మంది అక్కడికి వచ్చి ఉన్నారు. ఎంతో మంది ఆప్యాయతతో వస్తున్నారు కాబట్టి అందరితో మాట్లాడాలి అనే పరిస్థితి ఉండకూడదు అన చెప్పాను. వారు హాస్పిటల్ నుండి వచ్చిన తరువాత ఒక మీటింగులో కలిశారు. ఆ సందర్భములో మాట్లాడాను. అదే తుది చూపు. ప్రమాణ స్వీకారం సందర్భములో నేను లేను. వారి మరణ వార్త ఎంతో బాధను కలిగించింది. నిజంగా చిన్న వయస్సులోనే ఆయన మరణించడం చాలా విచారకరమైన విషయం. ఆయన స్నేహశీలి. వారి మరణం కాంగ్రెస్ పార్టీకి నష్టమని చెప్పిన దానితో ఒప్పుకుంటున్నాను. ఒక మంచి స్నేహితుడు. సహృదయం కల వ్యక్తి. వారు లేని వెలితిని వారి కుటుంబములో ఎవరు తీర్చలేరు. వారి మృతిపట్ల వారి కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి):- అధ్యక్షా మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారితో నాకు చాలా కొద్ది రోజుల పరిచయం ఉంది. అయినప్పటికి కూడ ఆయన మరవలేనటువంటి వ్యక్తి. అతి తక్కువ సమయములో హృదయపూర్వకమైన స్నేహం చేయడం ఆయనలో ఉన్న ఒక ప్రత్యేకత. ఏమైనా విషయాలు చెప్పదలచుకుంటే ముఖం మీదనే చెప్పేవాడు ఆయన. చాలా సందర్భాలలో నాకు చాలా సంతోషం అనిపించింది, అంత స్పష్టంగా మాట్లాడుతూ ఉంటే: అటువంటి వ్యక్తి యీనాడు మనలో లేడు. ఆయన లేని లోటు స్పష్టంగా కొట్టవచ్చినట్లు మనకు కనపడుతున్నది. మా పార్టీ తరఫున వారి కుటుంబానికి సంతాపాన్ని వ్యక్తపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి
మృతిపట్ల సంతాపము.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):-అధ్యక్షా, మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారితో నాకు ఉండే పరిచయం చాలా తక్కువ. వారు గత సంవత్సరం యీ సభకు సభ్యులుగా వచ్చిన తర్వాత చెన్నారెడ్డిగారి హయాములో మంత్రి అయిన తరువాత జనార్ధన రెడ్డిగారి మంత్రివర్గములో ప్రమాణ స్వీకారము చేసిన రోజుననే అకాల మరణం చెందడం వాస్తవానికి చాలా విచారకరమైనటు వంటి విషయమే గాకుండా శాసన సభ్యులందరిని శోకములో ముంచివేసిందని చెబితే అందులో అతిశయోక్తి లేదు. అయితే వారిలో యీ కొద్ది కాలము పరిచయములో చూచింది ఏమంటే, ఆయన చాలా విశాల హృదయం కలిగి చిత్తశుద్ధి కలిగినటు వంటి వ్యక్తి అని. వారిది ఏ కల్మషం లేనటువంటి హృదయం. వారు ఎవరితో మాట్లాడినా కూడ హృదయం విప్పి మాట్లాడే వారు. ఒకప్పుడు నాకు అనిపించింది – యింత మంచి మనిషి కాంగ్రెస్‌లో ఉండడం చాలా గొప్ప విషయమని – అంత మంచి వారు కూడ కాంగ్రెస్‌లో ఉంటారా అనిపించింది. వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ముఖ్యమంత్రి గారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నా తరఫున, నా పార్టీ తరఫున, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా సౌమ్యుడు, స్నేహశీలుడు శ్రీ మాగంటి రవీంద్రనాధ్ చౌదరి అకాల మరణం పొందడం చాలా దురదృష్టకరం అందులోను మంత్రిగా ప్రమాణ స్వీకారము చేసిన కొన్ని క్షణాలలోనే వారు మరణిం చడం అనేది చాలా బాధాకరమైన విషయం వారి జీవిత విశేషాలు గురించి చాలా మంది గౌరవ సభ్యులు వివరించారు. వారితో ఏకీ భవిస్తున్నాను వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి):- అధ్యక్షా, స్వర్గీయ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారితో నాకున్న పరిచయం చాలా తక్కువే వారు మంత్రి అయ్యాకనే నాకు వారితో పరిచయ భాగ్యము కలిగింది ఆ కొద్ది కాలములోనే నేను ఆయనలో మహనీయుడిని చూడగలిగాను. వారు ఎంత మంచివారో – అవసరం వస్తే ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరైనా పరుషంగా మాట్లాడితే సహించేవారు కాదు. వ్యవహా రాలలో చాలా ఉదాత్తంగా ప్రవర్తించేవారు తెలుగుదేశం, కాంగ్రెసు పార్టీ అనేటటువంటి విషయాలలో ఎక్కడైనా ఏ సందర్భములోనైనా ఎవరైనా పక్షపాత ధోరణితో మాట్లాడితే వారిని మందలించి సరియైన మార్గములో పెట్టినటువంటి

సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వారిని కోల్పోవడం మా పార్టీకే కాదు, రాష్ట్రము అంతటకు చాలా నష్టమని స్పష్టముగా కనపడుదున్నది. వారి పట్ల ఆ జిల్లా ప్రజలకు ఉన్న అపరాభి మానాలు చూడాలంటే నిజంగా నేను వారు చనిపోయినప్పుడు వారి ఊరికి వెళ్ళినప్పుడు ఆ జిల్లా ప్రజల ప్రేమను వారు ఎంత సంపాదించుకున్నారనేది అక్కడ నేను చూసినప్పుడు నాకు అర్థము అయినది. అటువంటి మంచి మిత్రున్ని పోగొట్టుకున్న లోటును ఎవరు తీర్చలేరని మనవి చేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, నా తరఫున, పార్టీ తరఫున కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాడ సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ సిపాహ్. వెంకట హరిరామ జోగయ్య (పాలకొల్లు):- అధ్యక్షా, శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి మరణము పట్ల మేము అంతా కూడా చాలా దిగ్భ్రాంతిని పొందడం జరిగింది. వారు మా పశ్చిమ గోదావరి జిల్లాలో కాంగ్రెసు పార్టీకి ముఖ్యమైన అధినేతగా ఉంటూ మా అందరికి కూడా ఎంతో అండదండలు యిస్తూ, వారు మా జిల్లాలో కాంగ్రెసు పార్టీని ముందుకు వర్ధిల్లింపచేక్కు చేశారన్న సంగతి మీ అందరికి తెలిసినదే. నేను తెలుగుదేశం పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెసులో చేరిన సందర్భములో అనుకుంటాను – మా యిద్దరి మధ్యన భేదాభిప్రాయాలున్నా నన్ను దగ్గరకు చేర్చుకుని మనం యిద్దరము కలసిమెలసి పని చేస్తే పశ్చిమ గోదావరి జిల్లాలో కాంగ్రెసు ఎంతో బలపడుతుందనే అవకాశం ఉంటుందనే ధోరణిలో మా సహాయాన్ని తీసుకుని పనిచేసినటువంటి సంగతి మీ అందరికి తెలుసు. వారి కన్నా నేను సీనియరును అయినా నేను వారికి జూనియర్‌గా భావిస్తూ, వారి నాయకత్వానికి సహకరిస్తూ ఉండడము జరుగుతూ ఉండేది. వారు లేనటువంటి లోటు అనే విషయం ఈ రోజున పశ్చిమ గోదావరి జిల్లాలో చిన్న విషయం కాదనే అభిప్రాయం మన అందరికి ఉంది. వారు మరణం చాలా తీరని లోటు అని భావిస్తున్నాను. వారి అకాల మరణానికి చింతిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

డాక్టరు శ్రీమతి జి. కుతుహలమ్మ (ఆరోగ్య, వైద్యశాఖా మంత్రి) అధ్యక్షా, స్వర్గీయ శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారు 1981 సంవత్సరములో పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు చైర్మనుగా ఉన్నప్పుడు నేను మా చిత్తూరు జిల్లా పరిషత్తు అధ్యక్షురాలుగా ఉండేదాన్ని. అప్పుడప్పుడు సమావేశాలకు జిల్లా పరిషత్తు అధ్యక్షులము హైదరాబాదు వస్తూ ఉండే వారము.

వారు మా పట్ల ఎంతో సోదరభావము చూపుతూ ఎన్నో విషయాలు గురించి వారు మేము చర్చించుకుంటూ ఉండే వారము. తరువాత వారు మంత్రిగా వచ్చారు. వారికి మొదట దేవాదాయ శాఖ యిచ్చారు. వారికి యిష్టము లేకపోయినా స్వీకరించారు. తరువాత వారు సహకార శాఖామాత్యులు అయ్యారు. పాత మంత్రివర్గము మారి కొత్త మంత్రివర్గము వచ్చినప్పుడు కాంగ్రెసు పార్టీ తరఫున ఉన్నటువంటి సభ్యులలో ముగ్గురము జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా పని చేసిన వారము. పంచాయతీ శాఖ ఎవరికి వస్తుందోద అని అనుకున్నాము. వారికి యిచ్చారు. మేము అంతా చాలా సంతోషపడ్డాము. పెద్దలైనటువంటి శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారు బడుగు వర్గాల కోసము పాటుపడినటువంటి వ్యక్తి, ఆయనకు ఇటువంటి శాఖ దొరికినందుకు మేము అంతా ఎంతో సంతోషపడినాము. కాని చాలా సమయం లేకుండా వారు ప్రమాణ స్వీకారము చేసిన కొన్ని క్షణాలలోనే వారు హఠాత్తుగా మరణానికి గురి అయిన దానికి చాలా ఆశ్చర్యపడుతున్నాము. మేము చాలా బాధపడుతున్నాము. మేము వారి కుటుంబ సభ్యులను కలిసినప్పుడు ముఖ్యంగా వారి సతీమణిని కలిసినప్పుడు వారి అయోమయ పరిస్థితిని చూసినప్పుడు మేము ఎంతో కలత చెందాము. వారికి అటువంటి బాధను భగవంతుడు ఎందుకు కలిగించాడా అని బాధపడ్డాము. సహజమైన ప్రకృతిసిద్ధమైనటువంటి దానికి ఎవరము ఎదురుపోలేము. భరించవలసిందే. అటువంటిది రాకూడదని భావిస్తున్నాము. అటువంటి సోదరులు ప్రస్తుతం మన మధ్యలో లేనందుకు బాధపడుతూ వారి ఆత్మకు శాంతి ప్రసాదించమని భగవంతుని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుకుంటున్నాను. తమరు ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ అల్లూరి సుభాష్ చంద్రబోసు (భీమవరం):- అధ్యక్షా, శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారికి మాకు ఉన్నటు వంటి అవినాభావ సంబంధం ఈనాటిది కాదు. రాజకీయంగా వారికి మాకు రెండు తరాల నుంచి ఉంటున్నటువంటి సంబంధం యిది. ఆయన మరణము వలన ఆయన కుటుంబానికి దురదృష్టమే అని చెప్పాలి. నేను ఆ రోజున - ఢిల్లీలో ఉండగా వారితో రాత్రి ఫోనులో మాట్లాడడం, తరువాత ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారము చేసిన తరువాత యింటికి వెళ్లడం - తరువాత ఫోను చేయడం జరిగింది. కొన్ని గంటలలోనే మరలా ఈ విధంగా జరిగింది అప్పటికప్పుడు, ఈ వార్త వినగానే మేము బయలుదేరి యిక్కడకు రావడం, దురదృష్టవశాత్తు ఆ రోజు ఆయన దహన సంస్కారాలకు కూడా హాజరు కాలేకపోవడం జరిగింది ఆయన హఠాన్మరణం కేవలం రాష్ట్రానికో, పార్టీకో,

శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి
మృతిపట్ల సంతాపము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు (మధిర):-అధ్యక్షా, మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు, మంత్రిగా ప్రమాణ స్వీకారము చేసిన కొద్ది వ్యవధిలోనే మరణించడం చాలా విచారకరము. ఆయన జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్‌గా, మంత్రిగా కాకపూర్వమే, గత 15 సంవత్సరాలుగా ఆయనతో నాకు పరిచయం ఉంది. ముఖ్య మంత్రిగారు చెప్పినట్లుగా తన రాజకీయమైనటువంటి ప్రత్యేకతను కాపాడుకుంటూ అజాతశత్రువుగా వ్యవహరించిన వ్యక్తి. ఏ ఒక్కరితో కూడ ఆవేశపూరితంగా గాని లేకపోతే కోపం వస్తే కక్షతోగాని వ్యవహరించే పద్ధతి లేకుండా, దానిని అంతవరకే పరిమితంచేసి మరిచిపోయి, పది మందితో కలసిమెలసి ఉండే స్వభావం కలిగిన వ్యక్తి ఆయన. జనార్ధనరెడ్డిగారి మంత్రి వర్గములో సభ్యులుగా చేరక ముందు ఆయన అపోలో హాస్పిటల్‌లో ఉన్నప్పుడు నేను వెళ్ళి చూచి వచ్చాను. మీరు జాగ్రత్త తీసుకోవాలి అని చెప్పాను. అప్పటికే వారి మిత్రులు బంధువులు అనేక మంది అక్కడికి వచ్చి ఉన్నారు. ఎంతో మంది అప్యాయతతో వస్తున్నారు కాబట్టి అందరితో మాట్లాడాలి అనే పరిస్థితి ఉండకూడదు అన చెప్పాను. వారు హాస్పిటల్ నుండి వచ్చిన తరువాత ఒక మీటింగులో కలిశారు. ఆ సందర్భములో మాట్లాడాను. అదే తుది చూపు. ప్రమాణ స్వీకారం సందర్భములో నేను లేను. వారి మరణ వార్త ఎంతో బాధను కలిగించింది. నిజంగా చిన్న వయస్సులోనే ఆయన మరణించడం చాలా విచారకరమైన విషయం. ఆయన స్నేహశీలి. వారి మరణం కాంగ్రెస్ పార్టీకి నష్టమని చెప్పిన దానితో ఒప్పుకుంటున్నాను. ఒక మంచి స్నేహితుడు. సహృదయం కల వ్యక్తి. వారు లేని వెలితిని వారి కుటుంబములో ఎవరు తీర్చలేరు. వారి మృతిపట్ల వారి కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి):- అధ్యక్షా మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారితో నాకు చాలా కొద్ది రోజుల పరిచయం ఉంది. అయినప్పటికి కూడ ఆయన మరవలేనటువంటి వ్యక్తి. అతి తక్కువ సమయములో హృదయపూర్వకమైన స్నేహం చేయడం ఆయనలో ఉన్న ఒక ప్రత్యేకత. ఏమైనా విషయాలు చెప్పదలచుకుంటే ముఖం మీదనే చెప్పేవాడు ఆయన. చాలా సందర్భాలలో నాకు చాలా సంతోషం అనిపించింది, అంత స్పష్టంగా మాట్లాడుతూ ఉంటే: అటువంటి వ్యక్తి యీనాడు మనలో లేడు. ఆయన లేని లోటు స్పష్టంగా కొట్టవచ్చినట్లు మనకు కనపడుతున్నది. మా పార్టీ తరఫున వారి కుటుంబానికి సంతాపాన్ని వ్యక్తపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):-అధ్యక్షా, మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారితో నాకు ఉండే పరిచయం చాలా తక్కువ. వారు గత సంవత్సరం యీ సభకు సభ్యులుగా వచ్చిన తర్వాత చెన్నారెడ్డిగారి హయాములో మంత్రి అయిన తరువాత జనార్ధనరెడ్డిగారి మంత్రివర్గములో ప్రమాణ స్వీకారము చేసిన రోజుననే అకాల మరణం చెందడం వాస్తవానికి చాలా విచారకరమైనటువంటి విషయమే గాకుండా శాసన సభ్యులందరిని శోకములో ముంచివేసిందని చెబితే అందులో అతిశయోక్తి లేదు. అయితే వారిలో యీ కొద్ది కాలము పరిచయములో చూచింది ఏమంటే, ఆయన చాలా విశాల హృదయం కలిగి చిత్తశుద్ధి కలిగినటువంటి వ్యక్తి అని. వారిది ఏ కల్మషం లేనటువంటి హృదయం. వారు ఎవరితో మాట్లాడినా కూడ హృదయం విప్పి మాట్లాడే వారు. ఒకప్పుడు నాకు అనిపించింది – యింత మంచి మనిషి కాంగ్రెస్‌లో ఉండడం చాలా గొప్ప విషయమని – అంత మంచి వారు కూడ కాంగ్రెస్‌లో ఉంటారా అనిపించింది. వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ముఖ్యమంత్రి గారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నా తరఫున, నా పార్టీ తరఫున, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, సౌమ్యుడు, స్నేహశీలుడు శ్రీ మాగంటి రవీంద్రనాద్ చౌదరి అకాల మరణం పొందడం చాలా దురదృష్టకరం అందులోను మంత్రిగా ప్రమాణ స్వీకారము చెసిన కొన్ని క్షణాలలోనే వారు మరణించడం అనేది చాలా బాధాకరమైన విషయం. వారి జీవిత విశేషాలు గురించి చాలా మంది గౌరవ సభ్యులు వివరించారు. వారితో ఏకీభవిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి):- అధ్యక్షా, స్వర్గీయ మాగంట్ రవీంద్రనాధ్ చౌదరి గారితో నాకున్న పరిచయం చాలా తక్కువే. వారు మంత్రి అయ్యాకనే నాకు వారితో పరిచయ భాగ్యము కలిగింది. ఆ కొద్ది కాలములోనే నేను ఆయనలో మహనీయుడిని చూడగలిగాను. వారు ఎంత మంచివారో – అవసరం వస్తే ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరైనా పరుషంగా మాట్లాడితే సహించేవారు కాదు. వ్యవహారాలలో చాలా ఉదాత్తంగా ప్రవర్తించేవారు. తెలుగుదేశం, కాంగ్రెసు పార్టీ అనేటటువంటి విషయాలలో ఎక్కడైనా ఏ సందర్భములోనైనా ఎవరైనా పక్షపాత ధోరణితో మాట్లాడితే వారిని మందలించి సరియైన మార్గములో పెట్టినటువంటి

సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వారిని కోల్పోవడం మా పార్టీకే కాదు, రాష్ట్రము అంతటికు చాలా నష్టమని స్పష్టముగా కనపడుదున్నది. వారి పట్ల ఆ జిల్లా ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలు చూడాలంటే నిజంగా నేను వారు చనిపోయినప్పుడు వారి ఊరికి వెళ్ళినప్పుడు ఆ జిల్లా ప్రజల ప్రేమను వారు ఎంత సంపాదించుకున్నారనేది అక్కడ నేను చూసినప్పుడు నాకు అర్థము అయినది. అటువంటి మంచి మిత్రున్ని పోగొట్టుకున్న లోటును ఎవరు తీర్చలేరని మనవి చేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, నా తరఫున, పార్టీ తరఫున కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట హరిరామ జోగయ్య (పాలకొల్లు):- అధ్యక్షా, శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి మరణము పట్ల మేము అంతా కూడా చాలా దిగ్భ్రాంతిని పొందడం జరిగింది. వారు మా పశ్చిమ గోదావరి జిల్లాలో కాంగ్రెసు పార్టీకి ముఖ్యమైన అధినేతగా ఉంటూ మా అందరికి కూడా ఎంతో అండదండలు యిస్తూ, వారు మా జిల్లాలో కాంగ్రెసు పార్టీని ముందుకు వర్ధిల్లించుకొని వెళ్ళిన సంగతి మీ అందరికి తెలిసినదే. నేను తెలుగుదేశం పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెసులో చేరిన సందర్భములో అనుకుంటాను - మా యిద్దరి మధ్యన భేధాభిప్రాయాలున్నా నన్ను దగ్గరకు చేర్చుకుని మనం యిద్దరము కలసిమెలసి పని చేస్తే పశ్చిమ గోదావరి జిల్లాలో కాంగ్రెసు ఎంతో బలపడుతుందనే అవకాశం ఉంటుందనే ధోరణిలో మా సహాయాన్ని తీసుకుని పనిచేసినటువంటి సంగతి మీ అందరికి తెలుసు. వారి కన్నా నేను సీనియరును అయినా నేను వారికి జూనియర్‌గా భావిస్తూ, వారి నాయకత్వానికి సహకరిస్తూ ఉండడము జరుగుతూ ఉండేది. వారు లేనటువంటి లోటు అనే విషయం ఈ రోజున పశ్చిమ గోదావరి జిల్లాలో చిన్న విషయం కాదనే అభిప్రాయం మన అందరికి ఉంది. వారు మరణం చాలా తీరని లోటు అని భావిస్తున్నాను. వారి అకాల మరణానికి చింతిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

డాక్టరు శ్రీమతి జి. కుతుహలమ్మ (ఆరోగ్య, వైద్యశాఖా మంత్రి) అధ్యక్షా, స్వర్గీయ శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారు 1981 సంవత్సరములో పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు చైర్మనుగా ఉన్నప్పుడు నేను మా చిత్తూరు జిల్లా పరిషత్తు అధ్యక్షురాలుగా ఉండేదాన్ని. అప్పుడప్పుడు సమావేశాలకు జిల్లా పరిషత్తు అధ్యక్షులము హైదరాబాదు వస్తూ ఉండే వారము.

వారు మా పట్ల ఎంతో సోదరభావము చూపుతూ ఎన్నో విషయాలు గురించి వారు మేము చర్చించుకుంటూ ఉండేవారము. తరువాత వారు మంత్రిగా వచ్చారు. వారికి మొదట దేవాదాయ శాఖ యిచ్చారు. వారికి యిష్టము లేకపోయినా స్వీకరించారు. తరువాత వారు సహకార శాఖామాత్యులు అయ్యారు. పాత మంత్రివర్గము మారి కొత్త మంత్రివర్గము వచ్చినప్పుడు కాంగ్రెసు పార్టీ తరఫున ఉన్నటువంటి సభ్యులలో ముగ్గురము జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా పని చేసిన వారము. పంచాయతీ శాఖ ఎవరికి వస్తుందోద అని అనుకున్నాము. వారికి యిచ్చారు. మేము అంతా చాలా సంతోషపడ్డాము. పెద్దలైనటువంటి శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారు బడుగు వర్గాల కోసము పాటుపడినటువంటి వ్యక్తి, ఆయనకు ఇటువంటి శాఖ దొరికినందుకు మేము అంతా ఎంతో సంతోషపడినాము. కాని చాలా సమయం లేకుండా వారు ప్రమాణ స్వీకారము చేసిన కొన్ని క్షణాలలోనే వారు హఠాత్తుగా మరణానికి గురి అయిన దానికి చాలా ఆశ్చర్యపడుతున్నాము. మేము చాలా బాధపడుతున్నాము. మేము వారి కుటుంబ సభ్యులను కలిసినప్పుడు ముఖ్యంగా వారి సతీమణిని కలిసినప్పుడు వారి అయోమయ పరిస్థితిని చూసినప్పుడు మేము ఎంతో కలత చెందాము. వారికి అటువంటి బాధను భగవంతుడు ఎందుకు కలిగించాడా అని బాధపడ్డాము. సహజమైన ప్రకృతిసిద్ధమైనటువంటి దానికి ఎవరము ఎదురుపోలేము. భరించవలసిందే. అటువంటిది రాకూడదని భావిస్తున్నాము. అటువంటి సోదరులు ప్రస్తుతం మన మధ్యలో లేనందుకు బాధపడుతూ వారి ఆత్మకు శాంతి ప్రసాదించమని భగవంతుని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుకుంటున్నాను. తమరు ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ అల్లూరి సుభాష్ చంద్రబోసు (భీమవరం):- అధ్యక్షా, శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారికి మాకు ఉన్నటు వంటి అవినాభావ సంబంధం ఈనాటిది కాదు. రాజకీయంగా వారికి మాకు రెండు తరాల నుంచి ఉంటున్నటువంటి సంబంధం యిది. ఆయన మరణము వలన ఆయన కుటుంబానికి దురదృష్టమే అని చెప్పాలి. నేను ఆ రోజున - ఢిల్లీలో ఉండగా వారితో రాత్రి ఫోనులో మాట్లాడడం, తరువాత ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారము చేసిన తరువాత యింటికి వెళ్ళడం - తరువాత ఫోను చేయడం జరిగింది. కొన్ని గంటలలోనే మరలా ఈ విధంగా జరిగింది అప్పటికప్పుడు, ఈ వార్త వినగానే మేము బయలుదేరి యిక్కడకు రావడం, దురదృష్టవశాత్తు ఆ రోజు ఆయన దహన సంస్కారాలకు కూడా హాజరు కాలేకపోవడం జరిగింది. ఆయన హఠాన్మరణం కేవలం రాష్ట్రానికో, పార్టీకో,

వ్యక్తిగతంగా నాకో మాత్రమే కాదు, దేశానికే లోటు, బాధాకరమైన విషయం. దేశంలోనే మొదటిస్థానం వహించిన పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షునిగా ఉన్న మహావ్యక్తి ఆయన. అది మనందరము గర్వించదగిన విషయం. ఆయనను గురించి ఎంతచెప్పినా, ఎన్ని గంటలు మాట్లాడినా, ఆయన లేకపోవడం అనేది తీరని లోటు. వారి కుంటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తమద్వారా ఈ ఈ శాసనసభ్యుల తరఫున, ప్రత్యేకంగా పార్టీ తరఫున, మా తరఫున అందజేస్తున్నాను. వారి కుంటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలను తెలియజేస్తూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగారావు - (తిరువూరు) :– అధ్యక్షా, గౌరవనీయులు, కీర్తిశేషులు, సహృదయులు, సద్భావన, దక్షత కలిగిన ఒక మంచి మనిషి, శాసనసభ సభ్యులు, పెద్దలు శ్రీ రవీంద్రనాథ్ చౌదరి గారి ఆకాల మరణం చాలా విచారకరమైనటువంటి విషయం. ఆయన ఉన్నతమైన కుటుంబంలో జన్మించిన వ్యక్తి. ఎన్నో విశాల భావాలు, ఉన్నత ఆశయాలు కలిగి ఉండడం మాత్రమే కాకుండా సామాన్య ప్రజానీకానికి మేలు చేకూర్చాలనే కాంక్ష, ఆశ, ఆలోచన, మంచి మనసు కలిగినటువంటి నాయకులు. సమస్యల పరిష్కారం విషయంలో, సహాయ సహకారాలను అందించడంలో ఏ వ్యక్తి ఆయన దగ్గరకు వెళ్ళినా, రాజకీయాలతో సంబంధం లేకుండా అది న్యాయసమ్మతమైనదయితే, నిర్మొహమాటంగా, నిజాయితీగా సహాయం చేయాలనేటటువంటి ఆలోచన కలిగిన ఒక మంచి నాయకుడు ఆయన. ఆయన కేవలం పశ్చిమ గోదావరి జిల్లాలోనే కాకుండా మూడు జిల్లాలలో మా పార్టీ తరఫున సమన్వయ కర్తగా, కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఉన్నతమైనటువంటి ఆధారభూతుడుగా ఉన్న నాయకుడు శ్రీ రవీంద్రనాథ్ చౌదరి. ప్రేమమయుడు, మంచి మనిషి, మంచి ఆలోచన చేయగల నాయకుడు. అటువంటి దక్షత, సహృదయత కలిగినటువంటి నాయకుడి అకాల మరణం కేవలం కాంగ్రెస్ పార్టీకే కాకుండా ఈ రాష్ట్రంలో మంచికి, రాష్ట్ర సంక్షేమానికే తీరని లోటు అని నేను తమ ద్వారా నా విచారాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగాలని భగవంతుని సహృదయంతో కోరుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

[illegible] రవీంద్రనాథ్ చౌదరి గారి
మృతి పట్ల సంతాపము

శ్రీ [illegible] (- [illegible]) - [illegible] చాలా తక్కువ [illegible] తెలుసు. [illegible] శాసనసభలో [illegible] సుమారు [illegible] నెలల పాటు [illegible] ఈ శాసనసభలో [illegible] మాత్రం, [illegible] [illegible] వారి [illegible] చాలా [illegible] వారికి తెలియజేస్తున్నాను [illegible] అయినప్పటికీ [illegible] [illegible] వెళ్ళనప్పుడే [illegible] [illegible] నిరాడంబరంగా [illegible] [illegible] కార్యక్రమాల విషయంలో [illegible] ప్రత్యేకంగా [illegible] [illegible] [illegible] చాలా గొప్ప విషయం [illegible] ఉన్నత వ్యక్తిత్వం గల [illegible] రవీంద్రనాథ్ చౌదరిగారు చనిపోవడం [illegible] కాంగ్రెస్ పార్టీకే కాదు, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ శాసన సభకు [illegible] లోటు అని నేను తెలియజేస్తున్నాను. వారికి [illegible] భగవంతుని ప్రార్థిస్తూ, వారి [illegible] నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ అవకాశం [illegible] నా ధన్యవాదాలను తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ [illegible] (గోపాలపురం):- అధ్యక్షా, మంచి వారిని దేవుడు త్వరగా తీసుకుపోతాడు అనే నానుడి శ్రీ రవీంద్రనాథ్ చౌదరి విషయంలో నిజమైందని నేను భావిస్తున్నాను. ఆయన సహృదయత, సౌహార్ద్రత, సౌశీల్యం, త్యాగశీలత, మేము మరచిపోలేనివి. 1983లో మొట్టమొదటి శాసనసభ్యునిగా ఎన్నిక అయినప్పుడు. మా జిల్లా జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ఉన్నప్పటికీ ఒక సమన్వయ భావంతో, మమ్మల్ని తమతో కలుపుకుంటూ, మమ్మల్ని ప్రోత్సహిస్తూ, మీరు యువకులు. బాగా పనిచేయాలి. మిమ్మల్ని చూసి నేను కూడా యువకుడిగా మారిపోయి మరింత ఉత్సాహంగా పనిచేయాలనే ఉంది అని మాతో అంటూ ఉండే వారు. వారి తండ్రి సీతారాందాస్ గారు పశ్చిమ గోదావరి జిల్లాలో [illegible] చరిత్ర కలిగిన వ్యక్తి. ఆయన జిల్లా పరిషత్ అధ్యక్షునిగా కీర్తి గడిస్తే, ఆయన తనయుడు జిల్లా పరిషత్ అధ్యక్షునిగా భారతదేశంలోనే ఉత్తమమైన జిల్లా అయిన మా జిల్లాను ఎంతో ఎత్తుకు తీసుకువెళ్ళినందుకు ఆ జిల్లా వాసులమైన మేము గర్విస్తున్నామని మనవి చేస్తున్నాను. విద్యావ్యాప్తి చేయాలనే తపన కలిగిన వ్యక్తి ఆయన. [illegible] సి.ఆర్. రెడ్డి కళాశాల, ఏలూరు. అభివృద్ధికి ఆయన చేసినటువంటి సేవ ఎంతో ఉందని

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు 
శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి
మృతిపట్ల సంతాపము.

ఈ సందర్భంగా ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. ఆయన తండ్రిగారి పేరుతో ఒక పాలిటెక్నిక్ భవనం కట్టించడానికి దోహదం చేసిన వ్యక్తి ఆయన. అటువంటి వ్యక్తి శాసన సభ్యునిగా శాసనసభా ప్రాంగణంలో అడుగు పెట్టిన తరువాత మాతో కలిసిమెలిసి ఎంతో చక్కగా మాట్లాడుతూ, సేవా భావంతో ఉండేవారు. అటువంటి వ్యక్తి మంత్రి అయిన తరువాత అదే విధానంతో కొనసాగడం ఆయన ఉన్నత భావాలను తెలియ జేస్తుందని మనవి చేస్తున్నాను. అటువంటి వ్యక్తికి దేవాదాయ ధర్మాదాయ శాఖను అప్పగించినప్పుడు, ఆయన అనుయాయులు ఆ శాఖ బాగాలేదన్నప్పుడు, ఆయన దాన్ని ఛాలెంజిగా తీసు కున్నాడు. దేవాదాయ శాఖను నేను ఎందుకు వేయకూడదు? దేవునికి సేవచేసే అవకాశం ఆ భగవంతుడు నాకు యిచ్చాడు. కాబట్టి యిప్పటి నుండి మాంసము ముట్టను అని ఆయన, ఆ పదవిని నిర్వహించినంత కాలం శాకాహారిగా ఉండడం అనేది ఆయన ఉన్నత భావానికి నిదర్శనం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆయన సెన్ సిన్సియారిటీ కూడా. మంత్రిగా ఆయన కావాలనుకున్న పంచాయతీరాజ్ శాఖ ఆయనకు వచ్చిన తరువాత దేవుడు ఆయనను తీసుకు వెళ్లడం చాలా బాధకరమైన విషయం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి, సంతాపం తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి) :– అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారి మరణం చాల విచారకర మైన విషయం. అప్పటి వరకు ఒక మనిషితో చాల సంతోషంగా మాట్లాడి ఒక గంట తరువాత అటువంటి వ్యక్తి మరణానికి గురి అయ్యారు అని వినడం ఇది నా జీవితంలోనే మొట్టమొదటిసారి. వారితో ఒక సంవత్సర కాలం పరిచయం ఉన్నా నిజంగా వారు స్వంత సోదరులులాగా మాకు ఏమైన చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు సంప్రదిస్తే రాత్రి అయినా కూడ చాల చక్కగా ఓర్పుగా మాకు సలహా చెప్పేవారు. వారు మొట్టమొదటిసారిగా మంత్రి అయి తిరుపతి వచ్చినప్పుడు కలిస్తే మీవు కూడ తప్ప కుండా తిరుమలకు రా అమ్మా అక్కడ మాట్లాడుదాము అని ఆహ్వానించడం జరిగింది. తరువాత కూడ ఎప్పుడైనా వారి దగ్గరకు వెడితే మా అమ్మాయి వచ్చింది అని అందరికీ చెబుతూ ఎంతో ఆప్యాయంగా మాట్లాడేవారు. నా పనులు ఏమీ కష్టము లేకుండా చేసిపెట్టేవారు. అటువంటి వారు చనిపోవడం నిజంగా నాకే కాకుండా ఇక్కడ ఉన్న మహిళా ఎం.ఎల్.ఎ. సోదరీ మణులకు చాల ఇబ్బందిగా ఉంది. జోవియల్‌గా నేను – మీరు రాష్ట్రానికి అంతా మంత్రి కాదు "మా తిరుపతికి మాత్రమే మంత్రి" అంటే నేను రాష్ట్రానికి అంతటికి మంత్రినే రాష్ట్రానికి

సంబంధించిన పనులు అంతా నా దగ్గర ఉంటాయి అని ధీమాగా చెప్పేవారు. వారు సహృదయులు, ఏ పార్టీలో ఉన్నా కూడ నలుగురికి ఉపయోగపడే విధంగా పార్టీతో సంబంధం లేకుండా ప్రతి వారికి సహాయం చేసేటటువంటి ధన్యజీవి వారు వారు చనిపోవడం చాల విచారకరం వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):- అధ్యక్షా, మంచి తనానికి మారుపేరు అయినటువంటి మిత్రులు శ్రీ రవీంద్రనాథ్ చౌదరిగారు పెద్దలు నర్సిరెడ్డిగారు చెప్పినట్లుగా వారు నిలువెల్ల మంచితనమే కనిపించేది. ఎంతో ఆత్మీయుడుగా ఒక శ్రేయోభిలాషిగా మాట్లాడుతున్నటువంటి అభిప్రాయం అందరికి కలిగేది ఆయనతో నాకు ఉండే పరిచయాన్నిబట్టి చూస్తే. వారిలో సిన్సియారిటీ ఆఫ్ పర్పస్ ఉండేది. ఏ పనిచేసినా కూడ నిండు మనస్సుతో చేయాలి అనే ఆశ ఆయనకు ఉండేది. జిల్లా పరిషత్తు చైర్మన్‌గా యావద్భారత దేశంలోనే ఒక ఉన్నతమైనటువంటి జిల్లా పరిషత్తుగా ఉండేట్లు దానిని తీర్చిదిద్దారు ఆ. మన. అసెంబ్లీలో నేను వారి ప్రక్కన కూర్చునే వాడిని. వారు క్వశ్చన్ అవరులో ఎప్పుడు ఏ క్వశ్చన్ ఆన్సరు చేసినా కూడ ఫైల్సు చూసి చెప్పేవారు కాదు. అందరు ఫైల్సు చూసి ఆన్సర్సు చెబుతూ ఉంటే వారు మాత్రం క్వయిట్ కాంట్రరీగా ఫైల్సు చూడకుండా జవాబులు చెప్పేవారు. ఫైల్సు చూసి చెప్పండి, ఏమైన పొరపాట్లు రావచ్చు అంటే నా మైండు కంప్యూటర్ లాంటిది నాకు అన్ని జ్ఞాపకం ఉంటాయి అనే వారు. ఏ మాన్ విత్ రోబస్టు కామన్‌సెన్సు. ఆ కామన్ సెన్సుతో ఫైలు చూడకుండా చెప్పేవారు. ఆయన సెన్సు ఆఫ్ డ్యూటీ కూడ ఎక్కువగా ఫీల్ అయ్యేవారు దానికి నిదర్శనం వారు మనం ఉద్యోగస్తులకు బాగా సహాయం చేస్తే మంచిది వారితో చాల బాగా ఉండాలి వాళ్లని మనం ప్రేమతో అభిమానంతో చూస్తే వాళ్లు వెయ్యిరెట్లు పనిచేస్తారు అనే వారు. వారు జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఉన్నప్పుడు అధికారులతో మీ అందరికీ జీప్సు ఇస్తాను అని చెప్పి ఆ జీప్సుకి డబ్బు రావడం ఆలస్యమైతే ముందు కొన్ని లక్షల రూపాలయలు వారు ఇచ్చి తన స్వంత డబ్బు ఇచ్చి తరువాత రీఇంబర్సుమెంటు చేసుకోవడమే దీనికి నిదర్శనం. ఆ విధంగా వారు ఏ మాట ఇస్తే ఆ మాట మీద నిలబడడానికి దానిని నిలబెట్టుకోడానికి వెనుకడుగు వేయకుండా తన క్రింద పనిచేసే అధికారులకు కావలసినటువంటివి చేస్తూ, వారి యోగక్షేమాలు చూసేవారు. అటువంటి చౌదరిగారు మరణించారు అంటే నమ్మలేని పరిస్థితి కలిగింది. అటువంటి మనిషిని కోల్పోయినందు నాకు ఎంతో బాధ కలుగుతోందని నేను హృదయ పూర్వకంగా షోసన్షి చేస్తున్నాను. పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి
మృతిపట్ల సంతాపము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల్):- అధ్యక్షా, పుట్టడం గిట్టడం అనేది మానవ జన్మ ఎత్తిన ప్రతి ఒకరికి కూడ సహజమే. జన్మ ఎత్తిన ప్రతి ఒక్కరు మరణించక తప్పదు. కాని జన్మ ఎత్తినందుకు నలుగురి చేత మంచి అనిపించుకుని నలుగురి మన్ననలు పొందినవాడు ధన్యుడు అటువంటి కోవకు చెందిన అమృతమూర్తి, సద్భావన కలిగి నటువంటి మాగంటి వారు ఈ రోజున మన మధ్యలో లేకపోవ డంతో మనకు చాల బాధ కలుగుతుంది. సానుభూతి తెల్పాలన్న కూడ ఎంతో బాధకలుగుతోంది. నాతోబాటు మంత్రిగా ఉండి నా ప్రక్క సీటులోనే ఉన్నటువంటి వారు ఎంతో ఆదరము, అభిమానముతో ఉండేవారు. వారి అప్యాయతను ప్రేమను తలచు కుంటూ ఉంటే కన్నులు నీళ్ళ క్రమ్ముతున్నాయి. వారు జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా జిల్లాకు చేసిన సేవలు మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు మనం పరిశీలిస్తే వారు చాల చిత్త శుద్ధితో వ్యవహరించేవారని అర్థమవుతుంది. వారు ఎండో మెంట్సు మినిష్టరుగా ప్రమాణం చేసిన తరువాత నాన్ వెజిటేరి యన్ దేవాదాయ మంత్రిగా ఉండకూడదు అని ఎంతో చిత్త శుద్ధితో వారు నాన్ వెజిటేరియన్ తినడం మానివేశారు. తదుపరి వారు పంచాయతీరాజ్ శాఖ తీసుకున్న ఒక క్షణం కూడ ఆ సంతోషాన్ని అనుభవించడానికి లేకుండా వారు దూరము అయి పోయారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా వారికి ఉన్న అనుభవంతో పంచాయతీరాజ్ శాఖను వారు ఎంతో చక్కగా నిర్వ హిస్తారు అనుకున్న ఆశలు అన్నీ మనకు కలలుగా మిగిలి పోయాయి. అటువంటి వ్యక్తి ఈనాడు మన మధ్యలో లేక పోవడం చాల దురదృష్టకరం. ఉన్న మాటను నిర్మొహమాటంగా చెప్పే స్వభావంతో చక్కటి హృదయంతో చేతికి ఎముక లేదు అన్న విధంగా దానధర్మములు చేసిన వ్యక్తి ఆయన. అటువంటి వ్యక్తి సేవలు మనకు ఇంకా పది కాలాలపాటు ఉంటే మా పార్టీకి, జిల్లాకి, రాష్ట్రానికి ఎంతో మేలు జరిగేది. వారి కుటుంబానికి నా హృదయపూర్వకమైన సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జాని, (చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి):- అధ్యక్షా, పెద్దలు మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి. జిల్లా పరిషత్ అధ్యక్షుడుగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తాను గ్రామాలలో పుట్టాడు కాబట్టి గ్రామీణ ప్రాంత ప్రజల మన్ననలను, ప్రభుత్వంయొక్క మన్ననలను, పొందాలనుకునే మంచి మనసు గల వ్యక్తి. ఆయన అందరి సమస్యలను తీరుస్తూ స్నేహ భావంతో మెలిగేవారు ఆయన అజాతశత్రువు. ఆయనకు ధనము ఉన్నా అధికారము ఉన్నా ఆయనలో దర్పం ఏమీ కనిపించేది

పుట్టాడు కాబట్టి గ్రామీణ ప్రాంత ప్రజల మన్ననలను, ప్రభుత్వం యొక్క మన్ననలను పొందాలనుకునే మంచి మనసు గల వ్యక్తి. ఆయన అందరి సమస్యలను తీరుస్తూ స్నేహ భావంతో మెలిగేవారు. ఆయన అజాతశత్రువు. ఆయనకు ధనము ఉన్నా అధికారము ఉన్నా ఆయనలో దర్పం ఏమీ కనిపించేది కాదు. దీనికి నేను ఒక ఉదాహరణ చెబుతాను. ఆయన ఎంతటి ఉదార స్వభావం గలవాడో దీనిని బట్టి తెలుస్తుంది. మొన్న హైదరాబాదులో పాతబస్తీలో అల్లర్లు జరిగినపుడు పేదవారు, బియ్యం, పాలు, కూరలకోసం అలమటిస్తూ ఉంటే ఆయన దాదాపు 50 బస్తాల బియ్యం ఆ ప్రాంత బస్తీ ప్రజలకు స్వయంగా అందజేసారంటే ఆయన ఉదార స్వభావం దీనిని బట్టి తెలుసుకోవచ్చును. ఆయన రాజకీయములలో ప్రవేశించినప్పటి నుంచి కూడా ప్రజలకు ఆయన జీవితాన్ని అర్పించిన వ్యక్తి అని మనవిచేస్తున్నాను. అందుకనే అలాంటి వ్యక్తి పోవడం పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు చాలా తీరని లోటుగా భావిస్తున్నారని మనవిచేస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలేకాక రాష్ట్రంలోనే మొత్తం జనాభా అటువంటి ఉదార స్వభావంగల వ్యక్తిని కోల్పోయినందుకు చింతిస్తున్నారని మనవిచేస్తున్నాను. కాబట్టి ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతిని తెలుపుకుంటూ ఆయనకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎస్. రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, ఉన్నత సాంప్రదాయాలు కలిగిన వ్యక్తి, ఉన్నత ఆశయాలు కలిగిన వ్యక్తి సత్ సాంప్రదాయాలతో ఉల్లాసంగా, సహృదయం గల వ్యక్తి అయిన శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు మనల నుంచి దూరం కావడం దురదృష్టకరం. ఆయన అనేక మంది పేద విద్యార్థులకు సహాయంచేసి ఉన్నారు కాబట్టి ఆయనను తలచుకోని వారు ఉండరు. ఆయన రాజకీయంగా ఎంతో మందిని పైకి తీసుకువచ్చారు. ఆయన పార్టీకోసము ఎంతో కృషిచేసారు. ఆయన పేద విద్యార్థుల కోసము ఎన్నో విద్యాలయాలు నిర్మించారు. అంతేకాకుండా జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఆయన పనిచేసి పశ్చిమ గోదావరి జిల్లాకు నేషనల్ ఎవార్డును తీసుకువచ్చారు. అటువంటి గౌరవప్రదమైన అవార్డును భారత ప్రభుత్వం నుంచి తీసుకొన్న వ్యక్తి ఆయనే. అందువల్లనే యీ సభలో పార్టీ విభేదం లేకుండా అన్ని పార్టీలవారూ ఆయన గురించి మాట్లాడారు. ఆయన లేని లోటు పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తప్పక ఉంటుంది. అందువల్లనే నేను గానీ, రత్నగారు కానీ, రత్న కుమారిగారు గానీ ఆయనను కన్న తండ్రివలె చూసుకొని

గౌరవించేవారము. అటువంటి వ్యక్తి యీనాడు లేకపోవడం మా దురదృష్టం. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, దేవాదాయ శాఖ మంత్రిగా ఆయన చక్కగా ఆ పదవులను నిర్వహించారు. ఇంకా జిల్లా పరిషత్ శాఖను తీసుకొని ఆ శాఖకు కూడా వన్నె తెచ్చే లోపలే ఆయన పరమపదించడం యీ రాష్ట్ర ప్రభుత్వం యొక్క దురదృష్టం. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పంచాయతీలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిగారిని అడిగి ఆ శాఖ తీసుకున్నారు. ఆ విధంగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనేది రవీంద్రనాథ్ చౌదరిగారి ఆకాంక్ష. అటువంటి వ్యక్తి వారి కుటుంబానికి, యీ రాష్ట్ర ప్రజలకు దూరం కావడం యీ రాష్ట్ర ప్రజల దురదృష్టంగా మనవిచేస్తున్నాను. ఇక్కడ శాసన సభ్యులంతా ఆయన యొక్క భావాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన రవీంద్రనాథ్ చౌదరిగారి అకాల మరణంపట్ల నా సానుభూతి తెలియజేస్తూ వారి భావాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు 1989వ సంవత్సరంలో దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. అంతకు పూర్వము ఆయన పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్తు అధ్యక్షుడిగా ఉన్నారు. వారు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో పనిచేసారు. వారు సౌమ్యులు, మితభాషి. కార్యనిర్వహణలో పట్టుదలతో పనిచేసినవారు. తరువాత శ్రీ జనార్దనరెడ్డిగారి మంత్రివర్గంలో మంత్రిగా 22-12-90న ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తీవ్రమైన గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 55 సంవత్సరాలు.

ఆయన కుటుంబ సభ్యులకు యీ సభవారు తమ గాఢ సంతాపాన్ని తెలుపుకుంటూ వారి మరణంపట్ల యీ సభవారు రెండు నిముషములు మౌనం వహించవలసిందిగా కోరుచున్నాను.

(సభవారు రెండు నిముషాలు మౌనం పాటించారు)

## (2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కోన ప్రభాకర రావుగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు గారి మృతిపట్ల యీ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయ వలసిందిగా కోరుతూ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

అధ్యక్షా, పెద్దలు శ్రీ కోన ప్రభాకరరావు గారు ఏ విధంగా ఉండేది యిక్కడ అందరికి తెలుసు. ఆయన హుందా తనంతో సత్‌నడవడిక గలిగిన వ్యక్తి. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన బాపట్ల నియోజకవర్గంనుంచి మూడు దఫాలుగా యీ శాసనసభకు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వారు. శ్రీ కోన ప్రభాకరరావు గారిలో ఒక ప్రత్యేకత ఉండేది. ఆయన ఏ పని పుచ్చుకున్నా సైంటిఫిక్ అప్రోచ్‌తో ఆ పని చేసేవారు. ఆ పని కొరకై ఆయన శ్రమ అనుకోక ఎంత కష్టాలను ఎదుర్కోవలసి వచ్చినా ఓర్పువహించి ఆ పనిని సాధించే వారు. ఆయన చక్కని పార్లమెంటేరియన్ కూడా. ఆయన యీ సభలో అధ్యక్షుడుగా ఉన్నపుడు ఆనాటి మంత్రివర్గంలో నేను పనిచేయడంవల్ల ఆయన సభ నడిపించే తీరు ఒక ఉన్నత స్థాయిలో ఉండేదని నేను చెప్పక తప్పదు. పాండిచ్చేరి, సిక్కిం లకు లెఫ్టనెంట్ గవర్నరుగా, మహారాష్ట్ర గవర్నర్‌గా ఎన్నో పదవులు నిర్వహించారు. పార్టీపైన తనకు ఉన్న మక్కువ ఎప్పుడూ చాటుకొనే వారు. ఎన్నో పదవులు నిర్వహించిన తరువాత రాష్ట్రానికి వచ్చి తన పార్టీకి సేవ చేయాలనే దృక్పధముతో ఒక కార్యకర్తగా బాపట్ల దగ్గర సుశిక్షితులైన కార్యకర్తలను తయారు చేయాలని ఒక ట్రెయినింగ్ సెంటర్ స్థాపించారు. ఆ శిక్షణాలయములో ఒక పార్టీకి సంబంధించిన వారినే కాకుండా - నేను స్వయంగా వెళ్ళి చూడడం జరిగింది. అన్ని విషయాలలోను సుశిక్షితులైన కార్యకర్తలుగా తీర్చిదిద్ద డానికి ఒక సిలబస్‌ను సృష్టించేసి, అలాగే ఉపాధ్యాయులను ఉంచి మట్టిలోంచి మాణిక్యాలను తీయాలనే తలంపు - ఒక సైంటిఫిక్ అప్రోచ్ వారికి ఉందని మనవి చేస్తున్నాను. ఆ వ్యక్తి ఆఖరి క్షణం వరకు పార్టీకి సేవచేస్తూ, ప్రజాస్వామ్య విలువలు కాపాడుకుంటూ మరణించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ వారికి జోహారులు అర్పిస్తూ మీ అనుమతితో వారి మరణంపట్ల సంతాప ప్రతిపాదన మూవ్ చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు గారి మృతిపట్ల సంతాపము. 13 మార్చి, 1991 17

"ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కోన ప్రభాకర రావు గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

"శ్రీ కోన ప్రభాకరరావుగారు 1967వ సంవత్సరములో శాసనసభ్యులుగా బాపట్ల నుండి మొట్టమొదటగా ఎన్నికైనారు. ఆ తరువాత 1972లో, 1978లో అదే నియోజకవర్గం నుంచి ఎన్నికైనారు. వీరు 1981లో రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఉన్నారు. ఆ తరువాత ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆయన శ్రీ భవనం వెంకట్రామ్, శ్రీ కె. విజయభాస్కరరెడ్డిగార్ల మంత్రివర్గా లలో మంత్రిగా పనిచేశారు. వీరు పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా, సిక్కిం లెఫ్టినెంట్ గవర్నర్‌గా, మహారాష్ట్ర గవర్నర్‌గా కూడా పనిచేసారు. వీరు అక్టోబరు 10, 1990న గుండెపోటుతో మరణించారు. చనిపోయే నాటికి ఆయన వయస్సు 74 సంవత్సరములు."

తమ అనుమతితో ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మూవ్ చేయడమైనది.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, కోన ప్రభాకరరావుగారు ఏక్టర్‌గా, రాజకీయ నాయకుడిగా అందరి మన్ననలను చూరగొన్న వ్యక్తి. వారు పి.సి.సి. ప్రెసిడెంట్ అయిన తరువాత మేమంతా వారి దగ్గరకు వెళ్లినప్పుడు ఒక సందర్భములో వారు నటించిన సినిమా చూపించారు. మరి వారు శాసనసభ్యులుగా, స్పీకర్‌గా, పి.సి.సి. ప్రెసిడెంట్‌గా, లెఫ్టి నెంట్ గవర్నర్‌గా, ఆ తరువాత గవర్నర్‌గా అనేక హోదాలలో అందరి మన్ననలను చూరగొన్న వ్యక్తి. అలాంటి వ్యక్తి మరణించిన పరిస్థితిలో - ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఒక్క పార్టీకే కాకుండా సమాజానికి కూడా వారు లేకపోవడం లోటని చెప్పక తప్పదు. ఈ సందర్భముగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని మా పార్టీ తరఫున, నా తరఫున నేను సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- గౌరవనీయులైన కోన ప్రభాకరరావుగారు స్పీకర్‌గా, మంత్రిగా, గవర్నర్‌గా

ఉన్నతమైన పదవులు నిర్వహించిన వ్యక్తి. అంతేకాక ప్రజాస్వామ్యవాది కూడా, వారు స్పీకర్‌గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా గౌరవనీయులైన అంజయ్యగారు ఉండేవారు. అప్పుడు ఒక సందర్భములో నేను నిర్ణయించినది ఏమిటి, నేను చేయబోయేది ఏమిటని ఆయన అంటే వెంటనే వారు చేయిర్ నుంచి లేచి లోపలికి వెళ్ళిపోయారు. కాబట్టి ఆయన ప్రజాస్వామ్య వ్యక్తి, స్వాతంత్ర్య సమరయోధుడు. తరువాత అసలు అన్ని రాజకీయ పార్టీలతో అవినాభావ సంబంధముగల వ్యక్తి. మాతో కలిసిమెలసి ఉండేవారు. ఏ సమస్య వచ్చినా స్పీకర్‌గా మాకు అన్ని విషయాలలో తోడ్పాటుచేసి సహకరించేవారు. కాబట్టి, వారికి మా పార్టీ తరఫు నుంచి తీవ్రమైన సంతాపము తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని కూడా తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, గౌరవనీయులు, సహృదయులు కోన ప్రభాకరరావుగారి నిర్యాణం మాకు ఎంతో బాధ కలిగించిందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. నాకు వారు కేవలం రాజకీయంగా కాదు, సినిమా పరిశ్రమ మూలకంగా, ఒక నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా, కళాత్మకపరమైన సేవా విధానములో వారితో నాకు పరిచయం ఉంది. వారు ఎంతో విశిష్టత కలిగిన, భావోద్రేకమైన చిత్రాలు నిర్మించడం, ఆ విధమైనటువంటి పాత్రపోషణతో సంచలనం కలిగించడం మంచి చిత్రాలు తీసిన ద్రష్టలుగా నేను మనవి చేస్తున్నాను. ఆ తరువాత రాజకీయపరంగా ప్రతిభాశాలిగా ఎన్నో పోస్టులను, ఎన్నో బాధ్యతలను వారు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భముగా నేను వారు తలపుకు వచ్చినప్పుడు గుర్తు చేసుకుంటున్నాను. తొలుత గౌరవనీయులైన శాసనసభ్యులుగా, ఆ తరువాత ప్రజా సమస్యలకు స్పందించిన ఒక మంత్రివర్యులుగా, ఆ తరువాత ఒక రాష్ట్రానికి పూర్తి బాధ్యతవహించే గవర్నర్‌గా వారు ఎంతో ఉదాత్తమైన సేవలు కాంగ్రెస్ పార్టీకి నిర్వహించారు అన్నది లోకవిదితం. అదే విధంగా వారి విజ్ఞతను గుర్తించి వారికి కాంగ్రెస్ పార్టీవారు పి.సి.సి. ప్రెసిడెంట్‌గా పట్టం కట్టడం, వారు శాసన సభాధ్యక్షులుగా ఉండి సభను నిర్వహించడం ఈ సందర్భముగా గుర్తుచేస్తున్నాను. ఎన్నో విధాలుగా రాజకీయాలకు కూడా అతీతంగా ఉదాత్తమైన పద్ధతిలో సేవచేసి ఎంతో ఉల్లాసంగా ఉండిన వ్యక్తి. ఆయన ఎన్నో పదవులు నిర్వహించారు. పదవి పోయిన తరువాత కూడా అదే ఉల్లాసంతో ఉండేవారు. నిరాశ, నిస్పృహలకు అతీతంగా ఉండేవారు. కాంగ్రెస్ పార్టీ శిక్షణాలయాన్ని బాపట్లలో స్థాపించి రాజకీయ సంప్రోక్షణలో సుశిక్షితులైన వారిని

తయారు చేయాలని వారు ఆనాడు ఎలా వ్యవహరించారో అన్నది అందరికి తెలిసిన విషయమే. మరి ఎటువంటి నిరుత్సాహము, నిస్పృహచెందే పరిస్థితులలో కూడా ఏమాత్రమూ వెనుకంజ వేయకుండా ఉండే వ్యక్తులు సమాజములో అరుదు. కాబట్టి ఎంతో విశిష్టమైన సహృదయం కలిగిన మిత్రులు, కళాకారులు పోయినందుకు మా పార్టీ తరఫున మా హృదయపూర్వకమైన సంతాపాన్ని సభద్వారా తెలియజేస్తూ వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలిగించాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, కీర్తిశేషులు కోన ప్రభాకరరావుగారు, నేను పదేళ్లపాటు శాసనసభలో కలిసి ఉండడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వారు బహుముఖ ప్రజ్ఞాశాలి. వారు కళాకారులు, పరిపాలనా దక్షులు. అట్లాగే మన శాసనసభ స్పీకర్‌గా కూడా వారు వ్యవహరించారు. ఇందాకా విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు ఒకసారి అంజయ్యగారు వారితో 'మేము చెప్పింది ఏమిటి, మీరు చేస్తున్నది ఏమిటి?' అని అన్నారు. అప్పుడు ప్రభాకర్‌రావుగారు 'మీరు నన్ను డిక్టేట్‌చేస్తే నేను స్పీకర్‌గా ఉండడం అనవసరం' అని చెప్పి తన ఛేంబర్‌లోకి వెళ్లి తలుపు పెట్టుకున్నారు. ఎవరం వెళ్లి బ్రతిమాలినా చాలా సేపు తలుపు తీయలేదు. చివరికి అంజయ్యగారు వెళ్లి క్షమాపణ చెపితే అప్పుడు బయటకు వచ్చారు. అంటే ఆయనకు ప్రజాస్వామ్యం మీద అలాంటి పట్టుదల ఉండేది. అట్లాగే మిగతా విషయాలలో కూడా వారు ఖచ్చితంగా ఉండేవారు. వారు మొదటి ఐదు సంవత్సరాలు మాతో ఉన్నారు, తరువాత అధికార పార్టీలోకి వెళ్లి వివిధ పదవులను నిర్వహించారు. ఆ రకంగా వారు తమ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించారు. ఇప్పుడు వారి మరణం కాంగ్రెస్ పార్టీకే కాకుండా ప్రజాస్వామ్యానికే నష్టం అని మేము భావిస్తున్నాము. వారి మరణంపట్ల మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి మా సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రోశయ్య (చీరాల):- అధ్యక్షా, శ్రీ ప్రభాకర్ రావుగారు గుంటూరు జిల్లా వాస్తవ్యులు కావడం, చిరకాలంగా రాజకీయాలలో వారితో కలిసి పనిచేసే అదృష్టం ఉన్నవారిలో నేను కూడా ఒకణ్ణి. ఒక సాంప్రదాయ సిద్ధమైన కుటుంబంలో జన్మించి, తొలినుంచి చివరి వరకూ ఒక నిసల్పైన కాంగ్రెస్ వాదిగా, జాతీయవాదిగా వారు పపనిచేస్తూవచ్చారు. కేవలం రాజకీయ ధోరణితోనే కాకుండా నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టడం వారికి మొట్టమొదటి నుంచి అలవాటు. వారు

శాసనసభ్యులుగా ఉన్న బాపట్ల నియోజవర్గంలో ఇరిగేషన్ సౌకర్యాల బాగుసేత కోసం, పటిష్టత కోసం చాలా శ్రమచేసిన వారు. అంతేకాదు, పేదవారి సమస్యల పరిష్కారం కోసం, ప్రత్యేకంగా కాంగ్రెస్ శాసనసభ్యుడై ఉండి, కాంగ్రెస్ మంత్రి వర్గం ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న రోజులలో కూడా ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో జాప్యం జరిగితే అందుకు నిరసనగా నిరవధిక నిరాహారదీక్ష చేపట్టి ప్రభుత్వాన్ని కొంచెం కదిలించిన సాహసవంతుడు. వారు శాసనసభ్యులుగా, సినిమా నటులుగానే కాకుండా సినీ నిర్మాతగా, దర్శకుడిగా బహుముఖ ప్రజ్ఞ కలిగిన వారు. ఆయన గవర్నర్‌గా పనిచేసి రిటైర్ అయిన తరువాత కాంగ్రెస్ పార్టీ పటిష్టతకోసం అహరహం కృషిచేసిన ప్రముఖు లలో వారు కూడా ఒకరు. అలాంటివారు మన మధ్యలేకపోవడం ఈ రాష్ట్రానికి తీరని వెలితిగా నేను భావిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకొంటూ, వారి కుటుంబ సభ్యులందరికీ తమ ద్వారా నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, కీర్తిశేషులు కోన ప్రభాకరరావుగారు వ్యక్తిగతంగా నాకు గురుతుల్యులు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెద్దలలో పటిష్టమైన సిద్ధాంతాలు కలిగి, రాజకీయవాదిగా వాటిని అమలుచేయాలనే, సమాజపరం చేయాలనే ఒక పట్టుదలతో కృషిచేసిన వ్యక్తి ఆయన. ఈ దేశంలో ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండాలనే, ఈ దేశంలో దారిద్ర్యాన్ని పారద్రోలడానికి సమసమాజం తప్ప ఇంకో మార్గం లేదు, సమసమాజ స్థాపన అత్యవసరమన్న సిద్ధాంతానికి కట్టుబడి ఉండి, వారు పార్టీలో ఉన్నా, ప్రభుత్వంలో ఉన్నా, తు.చ. తప్పకుండా దానిని అమలుచేయడానికి ఆయన చేసిన కృషి అపారమైందని చెప్పడానికి ఇందాక రోశయ్యగారు చెప్పిన ఉదాహరణ ఒక్క మచ్చుతునక. ఇందాక రోశయ్యగారు చెప్పి నట్లు తన పార్టీ ప్రభుత్వం పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, అందుకు నిరసనగా అమరణ నిరాహారదీక్ష చేసిన వ్యక్తివారు, దారిద్ర్యాన్ని దూరంచేయడానికి సమసమాజం మినహా మరో మార్గంలేదని అందుకు కృషిచేసినవారు. ఆయన శాసన సభ్యుడిగా, మంత్రిగా, శాసన సభాపతిగా - ఇలా ఏ పదవిలో వున్నాసరే మనందరం వారి నుంచి నేర్చుకొనే విధంగా సమాజ పరంచేసే విధంగా వారు కార్యక్రమాలు నడిపారని మనవి చేస్తున్నాను. ఆయన పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఆయన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల గురించి ప్రజలకు తు చ తప్పకుండా తెలియజెప్పడానికి ఎప్పుడూ వెనుకాడలేదు ప్రజా స్వామ్యం, సామ్యవాదం - ఈ రెండు సిద్ధాంతాలూ కాంగ్రెస్ పార్టీ విధానాలని కోన ప్రభాకరరావుగారు గ్రామ గ్రామానా

చాటారని మనవి చేస్తున్నాను. వారు గవర్నర్ పదవిని నిర్వహించినా, మరే పదవిని నిర్వహించినా పేద ప్రజలను దారిద్ర్యం నుంచి దూరంచేయాలన్న ఏకైక ధ్యేయంతో, దీక్షతో పనిచేసిన వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తిని కోల్పోవడం అంటే - కేవలం గుంటూరు జిల్లానేకాదు, ఆంధ్రరాష్ట్రమే కాదు, భారత దేశం ఒక సమసమాజవాదిని, ప్రజాస్వామ్యవాదిని, ఒక జాతీయవాదిని కోల్పోయింది. ఇది దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. నాలాంటి వారికి ఆదర్శప్రాయుడైన వ్యక్తిని కోల్పోయామని చెప్పడానికి నేను వెనుకాడడంలేదని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా తమ ద్వారా వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, కీర్తిశేషులు కోన ప్రభాకరరావుగారు సౌమ్యుడు, ప్రముఖ కళాకారుడు, పరిపాలనా దక్షుడు, స్నేహశీలి, ప్రజాస్వామ్యంపట్ల బాగా విశ్వాసం కలిగిన ప్రముఖ జాతీయవాది. వారియొక్క ఆకాల మరణం చాలా విచారకరమైంది. వారి జీవిత విశేషాల గురించి అనేక మంది గౌరవ సభ్యులు చెప్పారు. వాటితో ఏకీభవిస్తూ వారి మరణంపట్ల మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను, వారి కుటుంబానికి సానుభూతిని తెలియ జేస్తున్నాను.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ):- అధ్యక్షా, కీర్తిశేషులు కోన ప్రభాకరరావుగారి మరణంపట్ల నా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. వారితో చాల కాలం పనిచేసే అవకాశం నాకు కలిగింది. వారు అన్ని రంగాలలో సమర్థవంతులు. వారు సాధారణ కుటుంబం నుంచి వచ్చినా అన్ని రంగాలలో వారి సామర్థ్యాన్ని చూపించగలిగారు. చిన్న పదవినుంచి, గవర్నరు పదవిదాకా వారు సమర్థతతో నిర్వహించగలిగారు. అన్నింటిలో సమర్థులనిపించుకొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడంలో వారు చాలా ముందంజ వేయడం జరిగింది. తన ఆరోగ్యం బాగులేకపోయినా కాంగ్రెస్ కార్యకర్తలలో క్రమశిక్షణ తేవాలని శిక్షణా శిబిరాన్ని కూడా నిర్వహించి ఆంధ్రరాష్ట్రంలోని కార్యకర్తలందరినీ క్రమశిక్షణగల కార్యకర్తలుగా తయారుచేసి పార్టీకి ఎనలేని సేవచేశారు. వారు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి గానీ, ప్రభుత్వానికిగానీ, దేశానికిగానీ తీరని లోటు అని మనవి చేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- శ్రీ కోన ప్రభాకరరావుగారి మరణంపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు, గౌరవ ప్రతిపక్షాల సభ్యులు, ఇతర నాయకులు వెలిబుచ్చిన సెంటిమెంట్స్‌తో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. శ్రీ ప్రభాకర రావుగారు కళారంగంలో ఉండి నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా

అన్ని రంగాలలో ఎట్లాగైతే ఉన్నారో అట్లాగే రాజకీయ రంగంలో ఉండి శాసనసభ్యుడిగా, మంత్రిగా, స్పీకర్‌గా, గవర్నర్‌గా – ఇలా అన్ని పదవులనూ నిర్వహించి విజయవంతుడిగా పేరుపొందారు. ఇవేకాకుండా చాలా మందికి తెలియని ఆయన పనిచేసిన రంగం మరొకటి ఉంది. ఆయన వంశతా లాయర్. ప్రముఖ లాయర్‌గా పేరుపొందిన వెంకట్రావుగారి కుమారుడు ఆయన. ఆయన కూడా పేరుపొందిన లాయర్, అటు క్రిమినల్‌సైడ్, ఇటు సివిల్‌సైడ్ కూడా పేరు సంపాదించిన లాయర్. ఇలా అన్ని రంగాలలో పేరు ప్రతిష్టలు సంపాదించి, పలు వర్షాలు ప్రజా సేవచేసిన ప్రభాకరరావుగారి మరణంపట్ల అందరితోపాటు నేనుకూడా ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ వారి మరణంపట్ల సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించాలని కోరుతున్నాను.

(సభ రెండు నిముషాలు నిలబడి మౌనం పాటించింది)

## (3) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ దివి కొండయ్య చౌదరిగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ శాసనసభ అధ్యక్ష స్థానాన్ని అలంకరించిన మరొక మహావ్యక్తి యొక్క విషయాన్ని ప్రస్తావించవలసి వచ్చింది – వారు దివి కొండయ్య చౌదరిగారు. దివి కొండయ్య చౌదరిగారు అవిభక్త నెల్లూరు జిల్లాలో ఒక పెద్ద రాజకీయ కుటుంబంలో జన్మించిన వ్యక్తి. వారి నియోజకవర్గం ఒకనాడు మా నియోజకవర్గంలో ఉండేది. అందువల్ల వారితో నాకు వ్యక్తిగతంగా ఎంతో సన్నిహిత సంబంధం ఉన్నది. 1978లో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్–ఐ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు ఆయన మొదటి సభాపతి. అప్పుడు కూడా, నేను మంత్రిగా పనచేసినప్పుడు వారు సభా నిర్వహణ విషయం గమనించే భాగ్యం కలిగింది. స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న వ్యక్తిగా, నిరంతర ఖద్దరుధారిగా పార్టీకి, జిల్లాకు, రాష్ట్రానికి ఎనలేని సేవ చేసినటువంటి వ్యక్తి. వారి వయస్సు కొంచెం ఎక్కువే అయినా ఇంత తొందరగా మరణిస్తారని నేను ఊహించలేదు. 70 సంవత్సరాలు యీ రోజుల్లో పెద్ద వయస్సు కాదు. ఆఖరు వరకు తన ప్రాంతం, తన నియోజకవర్గం, తన జిల్లాకోసం కృషిచేసినటువంటి వ్యక్తి. ఆ వ్యక్తిపట్ల గౌరవంగల మనందరం వారి మరణానికి

వెచారిస్తూ, వారు లేనిలోటు తీరని లోటును గుర్తు చేసుకుంటూ వారి కుటుంబానికి సానుభూతి మనమందరము తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ ఈ సానుభూతి ప్రతిపాదనను తమరి అనుమతితో చేస్తున్నాను.

"శ్రీ దివికొండయ్య చౌదరిగారి మరణంపట్ల యీ సభ వారు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, శోకార్తులైన కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియచేస్తున్నారు. శ్రీ దివి కొండయ్య చౌదరిగారు 1955 సంవత్సరంలో కందుకూరు శాసనసభ నియోజకవర్గం శాసనసభ్యుడుగా మొట్టమొదటిసారిగా ఎన్నికయ్యారు. తరువాత, వీరు అదే నియోజకవర్గం నుంచి 1962లో, 1978లో ఎన్నికయ్యారు. వీరు 1978 నుంచి 1980 వరకు శాసనసభ స్పీకర్‌గాను, శ్రీ అంజయ్యగారి మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేశారు. కొంత కాలంగా అస్వస్థతగా ఉంటూ 1990 నవంబరు 13న మరణించారు. చనిపోయినప్పుడు వారి వయస్సు 70 సంవత్సరాలు."

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- తీర్మానము మూవ్ చేయడము జరిగినది.

డా. డి. వెంకటేశ్వరరావు (పర్చూరు):- దివికొండయ్య చౌదరిగారు ప్రకాశం జిల్లా నివాసిగా, వారు శాసనసభ్యునిగా కందుకూరు నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు గెలు పొందినటువంటి వ్యక్తిగా, తరువాత వారు మంత్రివర్యులుగా తరువాత, శాసనసభ్యునిగా, స్పీకర్‌గా వారు నిర్వహించినటు వంటి పాత్రలు చాలా చిరస్మరణీయం. వారు శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు, అదే విధంగా మంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యంగా జిల్లాకు సంబంధించినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో వారు చూపిన చొరవవల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. నీటిపారుదల తదితర రంగాలలో వారు చూపిన చొరవవల్ల ఈనాటికీ కూడా ప్రజల మన్ననలను పొందినటువంటి వ్యక్తిగా గుర్తించుకొనేటటువంటి వ్యక్తి. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గం పరిధిలో రోడ్ల అభివృద్ధి, ఎలక్ట్రిఫికేషన్ ఆఫ్ విలేజెస్, నీటిపారుదల వ్యవహారా లలో ప్రజలు ఎప్పుడు కూడా గుర్తించుకొనే విధంగా వారు నిర్వ హించిన తీరు చిరస్మరణీయమైనటువంటిది. ఆ వ్యక్తిని కోల్పోయినటువంటి యీ సందర్భంలో వారి కుటుంబానికి పార్టీ తరఫున, నా తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. మహేంధర్‌రెడ్డి (కందుకూరు):- అధ్యక్షా, దివి కొండయ్య చౌదరిగారు మా ప్రకాశం జిల్లా రాజకీయాలలో ఒక కలికితురాయి. వారు మాలంటి యువతరానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చినటువంటి వ్యక్తి. వారు కందుకూరు నియోజకవర్గంలో ఎంతో స్నేహశీలిగా, సౌమ్యుడుగా, మరుపు రాని మహామనిషిగా ప్రవర్తించిన తీరు ఆంధ్రప్రజలలో ఆయనకు ఉన్న విశిష్ట స్థానాన్ని మరిచిపోలేరు. మరణించినప్పుడు మేము అక్కడకు పోయినప్పుడు కూడా ఎంతో మంది ప్రజలు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించిన సందర్భాలు కళ్ళారా చూశాము. ఆయన కందుకూరు నియోజకవర్గం నుంచి గెలిచిన తరువాత మంత్రి వర్యులుగా, శాసనసభ స్పీకర్‌గా పనిచేసినప్పుడు ఎంతో హుందాగా బాధ్యతను గుర్తెరిగి, అందరి మన్ననలను పొందారు. మాట వరుసకు ఒక ముక్కలో చెప్పాలంటే, ఆయన మాట కొంచెం కరకుగా ఉన్నప్పటికీ మనసు వెన్నలాంటిది. తాను నమ్మిన ఆశయానికి కట్టుబడి ఉండి, ఎన్నో కష్టనష్టాలు వచ్చినప్పటికి, ఎంతో హుందాగా తన జీవితకాలాన్ని వెళ్ళబుచ్చినందుకు వారికి, వారి కుటుంబానికి మా పార్టీ తరఫున, నా తరఫున కూడా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరు కుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- పూజ్యనీయులు, దివికొండయ్య చౌదరిగారు స్పీకరుగా ఉండేవారు. తరువాత మంత్రిపదవి కూడా నిర్వహించారు. వీరు స్వాతంత్ర్య పోరాటంలో కూడా స్వతంత్ర పార్టీలో ఉండి పనిచేశారు. తరువాత కాంగ్రెస్‌లో చేరారు. వారు స్పీకర్‌గా ఉన్నప్పుడు, మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కొంత తర్జనభర్జనలు జరిగినప్పటికీ కూడా సహనంతో, ఓపికతో ఉండేవారు. అప్పుడు గౌరవనీయులు అయిన కామ్రేడ్ శ్రీ సుందరయ్యగారు, ఓంకారుగారు ఉండగా, బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ప్రతి ఎమెండుమెంటుకు ఓపికతో, సహనంతో సుమారు 4,5 గంటలు అయినా, రాత్రి అయినా చట్టం ప్రకారం కార్యక్రమాన్ని ముగించడానికి తోడ్పడుతూ ఉండేవారు. కాబట్టి, వారి మరణంవల్ల మన రాష్ట్రం కూడా నష్టపోయింది. మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**Sri P. Ashok Gajapathi Raju (Vizianagaram):-** Mr. Deputy Speaker, Sir, Late Divi Kondaiah Chowdary was the Speaker of this august House when I first got elected in 1978. He took us interest that new Members should be encouraged, should be able to give

opportunities to project people's problems here, and to involve them fully in public life. Later on, he also held responsibility as a Minister in Government. He was a reputed lawyer also. He spent his life for improving the standard of living of his fellow Indian.

.

We remember his services and on behalf of our party, we share the sentiments expressed by the Leader of the House.

Thank you.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, కీ.శే. దివి కొండయ్య చౌదరిగారు వారూ మేమూ శాసనసభ్యులుగా ఈ శాసన సభలో కలిసి ఉండడం జరిగింది. తరువాత సభాధ్యక్షులు అయ్యారు. 'జాతాస్య మరణం ధ్రువం' అన్నట్లు పుట్టిన తరువాత మరణం తప్పదు. అయితే వారున్న కాలములో వారు చేసిన పనులు అనేవి మిగిలిపోతాయి. వారు మంత్రిగా కూడా పనిచేసారు. వారంతా కూడా నిర్వహించిన పాత్రలు సభ దృష్టిలో ఉన్నాయి. ఆనాటి ప్రజల దృష్టిలో కూడా ఉన్నాయి. అలాంటి వారు వారి జీవితాన్ని సార్థకముచేసుకున్నారు. మా పార్టీ తరఫున వారి మరణానికి ప్రగాఢ సానుభూతిని, వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- కీ.శే. దివి కొండయ్య చౌదరి గారి మరణంపట్ల సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రి గారు, ఇతర గౌరవనీయ శాసనసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయములతో పూర్తిగా ఏకీభవిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని మనమందరము ఆమోదిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మనము మౌనము పాటిద్దాం.

.

.

(సభ్యులందరూ లేచి రెండు నిముషాలు మౌనము పాటించిరి.)

1-4.

## (4) ఆంధ్రప్రదేశ్ మాజీ సభ్యులు శ్రీ ఎ. మహిపాల్ రెడ్డిగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి :– అధ్యక్షా, కీ.శే. ఎ. మహిపాల్ రెడ్డిగారు యువకులు, సమర్ధవంతుడు. 41 సంవత్సరాల యుక్త వయస్సులోనే మరణించడం అంటే ఎంతో విచారించ వలసిన విషయం. వారు ఆర్మూరు నియోజకవర్గ శాసన సభ్యుడుగా ఆ ప్రాంత ప్రజలకు ఎంతో సేవచేసిన వ్యక్తి. కాంగ్రెసు పార్టీకి ఎంతో సేవచేశారు. ఆ తరువాత ఆర్మూరు నియోజకవర్గము నుండి శాసనసభ్యుడుగా ఎన్నికై, రామారావు గారి మంత్రివర్గములో అటవీశాఖా మంత్రిగా, ఆ తరువాత అడవి అభివృద్ధి సంస్థ అధ్యక్షులుగా పనిచేశారు. మహిపాల్‌రెడ్డిగారి మరణం విచారకరమైన, ఎంతో తీరని లోటు. వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ఈ సభ సానుభూతిని తెలియజేసే తీర్మానమేది. ఈ తీర్మానాన్ని ఈ సభలో ప్రవేశపెడుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :– అధ్యక్షా, సోదరుడు, గౌరవనీయ విజ్ఞులు అయిన మహిపాల్‌రెడ్డిగారు ఆకస్మికంగా మరణించడం మా పార్టీకి ముఖ్యంగా ఎంతో తీరని లోటుగా వారంపట్ల మాకున్న భక్తిభావాన్ని వ్యక్తము చేస్తున్నాను. వారు 1989వ సంవత్సరములో అతి చిన్న వయస్సులోనే ఆదర్శవంతమైన రాజకీయ ప్రజాస్వామ్య విధానము భయ భక్తులతో ప్రారంభమైందని ఈ సందర్భంగా నేను వ్యక్తము చేస్తున్నాను. 1983లో తెలుగుదేశము పార్టీ ఆవిర్భవించినప్పుడు, పార్టీ విధానాలను తూచా – తప్పకుండా పాటించిన వ్యక్తిగా, వారు మా పార్టీయొక్క అభివృద్ధి కోసము, పార్టీయొక్క విధానాలకు కట్టుబడి, వాటి కనుగుణంగా ప్రజలకు ఎనలేని సేవ చేశాడు. అందువల్ల వారిపట్ల నాకున్న సోదర భక్తి భావనను వ్యక్తము చేస్తున్నాను. వారి విజ్ఞతను గుర్తించి వారు 1983లో ఫారెస్టు డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించబడినప్పుడు, మా పార్టీ విధానానికి అనుగుణంగా వారు ఎంతో వాతావరణ కాలుష్యానికి ఉపకరించే అడవి శాఖ అభివృద్ధికి ఎంతో తోడ్పడడం మేము ప్రత్యేకంగా గుర్తించ వలసినటువంటి విషయం. వారి నిర్వహణా సామర్ధ్యానికి జోహార్లు అర్పిస్తున్నాను. వారు 1989లో వారు ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు వారు చేసిన కృషిని ఈ సందర్భంగా వ్యక్తము చేయ వలసిన విషయంగా నేను మనవి చేస్తున్నాను. కేవలం అడవి శాఖ – అడవులంటే ధనికుల సొత్తుగా పేదవారికి ఉండే ఆ భావనను తొలగించి, వాటిని అభివృద్ధిపరచి, వాటిని పేదల

ఆశ్రయాలుగా మలచి, అడవిసంపదను పెంపొందించే విషయంలో వారు ఉదాత్తమైన సేవ, ఆదర్శవంతమైన పద్ధతిలో రాష్ట్రానికి చేశారని గుర్తుచేస్తున్నాను. వారు విజ్ఞులు, సౌశీల్యులు. వారు సామాన్య వ్యక్తిగా నాకు చెప్పేవరకు వారు సంపన్న కుటుంబములో పుట్టారని తెలియదు. వారు సామాన్య రైతు కుటుంబానికి చెందినవాడై, రైతులకు గట్టి తోడ్పాటు కలుగజేసిన సహచర సోదరుడు. వారికి నేను ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సమర్థిస్తున్నాను. ఇది కేవలం తెలుగుదేశం పార్టీకే అని కాక రాజకీయ ప్రమేయం కలిగిన జిల్లా నాయకుడిని, రాష్ట్రపరమైన భాగస్వుడిని కోల్పోయిన ఈ సందర్భములో మరొకసారి నా బాధను వ్యక్తము చేస్తున్నాను. యిది వారి కుటుంబానికే కాదు - యిదీ యీనాడు తెలుగుదేశం పార్టీకి తీరనిలోటుగా తెల్పియచేస్తూ వారి విజ్ఞతను మరొకసారి నేను మననం చేసుకుంటున్నాను. ఆకస్మిక మరణంతో ఎంతో దు:ఖంతో విలపిస్తున్న వారి మతాపితురులకు, వారి గృహిణీ మణికి, వారి బంధువులకు తెలుగుదేశం పార్టీ తరఫున మరొకసారి ప్రగాఢమైన సానుభూతిని తెలియచేస్తున్నాను. యిప్పటికి వారు మా కళ్ళముందే ఉన్నట్లుగా భావిస్తున్నాము. ఈ సంస్మరణ సభ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తము చేస్తూ, వారి ఆత్మకు భగవంతుడు సంపూర్ణమైన శాంతిని కలగచేయాలని, నా శ్రద్ధాంజలి తెలియ చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ యన్. సంతోష్‌రెడ్డి (ఆర్మూర్)) :- అధ్యక్షా, కీర్తి శేషులైన గౌరవనీయులైన శ్రీ మహిపాల్‌రెడ్డి గారు, నేను బాల్యము నుంచి కూడా మంచి స్నేహితులము. ఆయన మరణ వార్తను నేను తిరుపతిలో ఉండగా విన్నాను. నా మనస్సు కలచి వేసింది. ఆయనలో కొన్ని ప్రధానమైనవి రాజకీయ ఉన్నత విలువలు ఉండేవి. నేను మహిపాల్ రెడ్డిగారు - నేను జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులుగా ఉంటే వారు మండల కాంగ్రెసు యువజన కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నారు. నేను వారు కలసిమెలసి పనిచేసినాము. దాని తరువాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత. ఆయన ఆ పార్టీలో చేరారు. ఆయన పార్టీలో చేరిన తరువాత నేను ఆయన 1983 సంవత్సరంలో ఒకే నియోజకవర్గం నుంచి పోటీ చేసినప్పటికి వారు ఎంతో హుందాతనంగా మెలఃగుతూ వ్యక్తిగతమైన ద్వేషాలకు, విమర్శలకు తావుయివ్వకుండా వారు ఉన్నతమైన విలువలు కాపాడి నటువంటి మహా వ్యక్తిత్వాన్ని వారిలో నేను చూశాను. వారికి 46 సంవత్సరాల వయస్సులో 100 సంవత్సరాలు నిండినట్లుగా భగవంతుడు వారిని తన దగ్గరకు తీసుకుని పోయారు. వారి మరనముపట్ల నాకెంతో బాధగా ఉంది. వారి హఠాత్తు

మరణము చాలా బాధాకరమైన విషయమని మనవి చేస్తున్నాను. వారి మరణముపట్ల సానుభూతిని తెలియచేస్తూ నా యొక్క విచారాన్ని తెలియచేస్తూ వారికి ఆత్మశాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ యం. వేంకటేశ్వరరావు:- అధ్యక్షా, మిత్రులు మహిపాల్‌రెడ్డిగార్రి మరణ వార్త విన్న తరువాత చాలా బాధే కాకుండా ఎంతో అయోమయం ఏర్పడింది. వారు అతి చిన్న వయస్సులోనే మనలను అందరిని విడిచి వెళ్ళిపోయినందులకు చాలా బాధగా ఉంది. వారు ఈ రాష్ట్రములో అటవీశాఖా మాత్యులుగాను, అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మనుగా వ్యవహరించిన తీరు, శాసనసభలో వారు చేసిన ప్రసంగాలు రాజకీయ హుందాతనాన్ని, మంచితనాన్ని నిరూపిస్తున్నది. వారు చిన్నతనంలోనే మరణించి బాధను కలగచేశారు. వారు జిల్లా లోనే కాకుండా రాష్ట్రంలో రైతుల సమస్యలపట్ల స్ఫూర్తిని కలిగిస్తూ వారు ఎంతో సేవలు చేసేవారు వారు మనలను విడిపోయినందులకు ఎంతో తీరని లోటు ఉంది. కుటుంబ సభ్యులకు నా యొక్క సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి (సుజాతనగర్):- కీర్తిశేషులు శ్రీ మహిపాల్‌రెడ్డిగారు హఠాత్తుగా మరణించడం చాలా విచార కరం. వారు శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత వారు రాగానే అటవీశాఖామాత్యులుగా పదవీ స్వీకారం చేసిన తరువాత వారు ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మినిష్టరుగా ఉండడము జరిగింది. ఖమ్మం జిల్లా ఆంధ్రరాష్ట్రములోకల్లా అన్ని రాజకీయ పార్టీలకు ఆలవాలమైనట్టి ఆ జిల్లాకు ఆయన ఇన్‌చార్జి మినిష్టరుగా ఆయన ప్రవర్తించిన తీరు, రాజకీయ ఉన్నత విలువలు కాపాడిన వ్యక్తిగా ఆయన కార్యనిర్వాహణ చేసినప్పుడు నాకు చాలా సంతోషంగా ఉండేది. వారు చిన్న వయస్సులోనే అధికారంలోనికి వచ్చిన తరువాత దురుసుతనం లేకుండా వారు వ్యవహరించిన తీరు ఈ సందర్భంగా ప్రశంసించడం చాలా అవసరం. యితరులు కూడా వారికి ఆదర్శప్రాయంగా ఉండాలని నా అభిప్రాయం ఈ ఆ విధముగా ఆదర్శముగా ఉన్న వ్యక్తు లలో మహిపాల్‌రెడ్డిగారు ఒకరు వారు నా జిల్లాకు ఇన్‌చార్జి మినిష్టరుగా ఉంటూ నా నియోజకవర్గానికి రావడం, వారు భూమి పూజలు చేస్తూ ఉండడం, వారు అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, మంత్రి హోదాలో రావడం జరుగుతూ ఉండేది వారు మరణించిన తరువాత నాకు చాలా బాధ కలిగినది. వారి మృతిపట్ల ప్రతిపాదించిన తీర్మానంతో నేను ఏకీభవిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ నాకు

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డిగారి
మృతిపట్ల సంతాపము.

తమరు ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి (చెలకుర్తి):- అధ్యక్షా, మిత్రులు మహీపాల్‌రెడ్డిగారి హఠాన్మరణం వలన నాకు చాలా బాధ, విచారము కలిగినది. అతనికి నాతో ఉన్న పరిచయం, అనుబంధము, అన్యోన్యత ఉన్న విషయం మీకందరికి తెలిసినదే. నేను నా మాటలతో చెప్పవలసిన పనిలేదు. ఏమైనప్పటికి అందరు మిత్రులు చెప్పినట్లుగా పుట్టుట గిట్టుట సహజమైనప్పటికి ఉన్నటువంటి సంబంధాలు, వారు నిర్వహించిన పాత్ర ఎప్పుడూ చిరస్మరణీయమైన సంగతి అనేది స్పష్టమైన విషయం. కొన్ని మాటలు వారిని గురించి యిప్పుడు నేను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను. అందులో భాగంగా 1981. సంవత్సరములో నేను ఆయన సమితి అధ్యక్షులుగా పనిచేస్తూ, ఆనాడు ప్రభుత్వము ఏర్పాటు చేసిన సమావేశాలకు హాజరవుతూ పురోగమనం వైపు మార్పులు గురించి వారు నేను ఆలోచనలు చేస్తూ, పయనిస్తూ, ఆ విధంగా భాగస్వాములుగా ఉంటూ ఉండేవారము. తెలుగుదేశం ఆవిర్భవించిన తరువాత మేము అందులో చేరాము. 1982 సంవత్సరములో వారు ఓడిపోయారు. తరువాత గెలిచి శాసనసభ్యులు అయిన తరువాత వారు అటవీశాఖామాత్యులుగా, అటవీ సంస్థ ఛైర్మనుగా పనిచేయడం అనే విషయం మీ అందరికి తెలిసినదే. 1985 సంవత్సరములో తిరిగి శాసన సభ్యుడుగా ఎన్నికయ్యారు. మంత్రిగా తిరిగి 1989 సంవత్సరములో అటవీశాఖ సంస్థ అధ్యక్షులుగాను, పార్టీలో వివిధ హోదాలలోను పనిచేయడం జరిగింది. గ్రామీణ వ్యవస్థలో మార్పులు గురించి, రైతులు సంక్షేమం గురించి, కూలీల స్థితిగతులు మెరుగుపరచడానికి గ్రామీణ వ్యవస్థలో మార్పు కోసము కృషిచేయాలని తపన ఆవేదన ఉండేది. ఈ విధముగా మేము అందరము 8 సంవత్సరములు అన్యోన్యముగా పని చేయడం అనేటటువంటిది మరువరానటువంటిది. ఏది ఏమి అయినప్పటికి ఆయన మానవతాశీలి, సహృదయుడు, ఆత్మీయత గల స్నేహితుడు. వారు సమాజంపట్ల కూడా సహృదయత కలిగి ఉండే వ్యక్తి. ఈ సమాజం కొరకు అవసరమయిన వ్యక్తి ఈనాడు లేనిది తీరనిలోటు: రైతు కూలీల సంక్షేమానికి, సమాజ మార్పుకు తీరనిలోటని నేను భావిస్తున్నాను. ఆయనతో నాకు, మంత్రివర్గంలోని వారందరికి అనుబంధం ఉన్నది. అప్పుడు మంత్రివర్గంలో మేమందరం అది రద్దు అనండి, లేక అందరం విడిపోవడం అనండి ఇవన్నీ జరిగిన సందర్భంలో ఆయన కనీసం ఒకటి, రెండు గంటలు ఏడ్చి, మా అందరిని ఏడ్పించిన సంఘటన చాలా మరపురానిది. ఇలాంటి పరిస్థితిని ఏ విధంగా సరిదిద్దాలనే తపనతో ఉండే వ్యక్తి. ఇలాంటి సంఘటనలు సహజంగా జరుగుతూ ఉంటాయి. కానీ అప్పుడప్పుడు అనుభవాలను గుర్తుచేసుకోవడం అవసరం కాబట్టి ఈ మాటలు చెబుతూ

అతని యొక్క మరణానికి నా విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను. ఆ కుటుంబానికి నా సంతాపాన్ని తెలియపరుస్తూ, ఎప్పుడూ మరపురాని ఆత్మీయ మిత్రుడిగా భావిస్తూ, అతని ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మహిపాల్‌రెడ్డిగారు చిన్న వయస్సులోనే అకాల మరణానికి గురికావడం చాలా విచారకరం. 1985వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన అటవీశాఖ మంత్రిగా ఉన్నారు. అంతేగాకుండా మా జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్నారు. నాకు బాగా గుర్తు - ఒకసారి మేము ఏదో ఆఫీసు పనిమీద సెక్రటేరియట్‌కు వెళ్లితే తాను ఎవరో పరిచయం చేసుకొని, తను మా జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా వస్తున్నాను అని తెలియజేశారు. ఆయన ఉన్నంత కాలం మా దగ్గర చాలా చక్కగా స్నేహశీలిగా వ్యవహరించి, అన్ని పార్టీల వారికి అందుబాటులో ఉండేవారు. మరువలేని వ్యక్తి. ఆయన మరణానికి మా పార్టీ తరఫున సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, కీర్తిశేషులు మహిపాల్‌రెడ్డిగారి మరణం వలన ముఖ్యంగా మా నిజామాబాద్ జిల్లా, అంతేగాకుండా తెలుగుదేశం పార్టీ చాలా సమర్థవంతమైన నాయకుడిని, అహర్నిశలు జిల్లా అభివృద్ధి పట్ల, తెలుగుదేశం పార్టీ అభివృద్ధిపట్ల కృషిచేసిన నాయకుడిని కోల్పోవడం జరిగింది. ముఖ్యంగా మహిపాల్‌రెడ్డిగారు చిన్నతనం నుండే రాజకీయాలలో ఉంటూ 1981వ సంవత్సరంలో భీమ్‌గల్ సమితి ప్రెసిడెంట్‌గా ఎన్నిక అయి ఆ ప్రాంతంపట్ల, నిజామాబాద్ జిల్లా అభివృద్ధిపట్ల ఎంతో కృషిచేయడం జరిగింది. అప్పటి రాజకీయ పరిస్థితులపట్ల ఏవగింపు కలిగి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగినప్పుడు ప్రప్రథమంగా బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీలో చేరిన మహిపాల్‌రెడ్డిగారు మొట్టమొదటి సమితి ప్రెసిడెంట్ అయ్యారు. ఆనాడు వారి కృషివలన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, తరువాత వారు అటవీశాఖ అభివృద్ధి చైర్మన్‌గాను, రాష్ట్ర అటవీశాఖా మాత్యులుగాను ఉండి ఎనలేని కృషిచేశారు. స్నేహశీలి, మృదుభాషి, హుందాతనంతోటి వ్యక్తిత్వాన్ని నిలుపుకున్న నాయకులు వారు. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా నాయకుడిగా వారు చేసిన కృషితలచుకుంటే ఎంతో మనస్తాపం కలుగుతుంది. వ్యక్తిగతంగా మహిపాల్‌రెడ్డిగారు ఎంతో హుందాతనంగా కనిపించినను, ముఖంచూస్తే భయంకరంగా ఉన్నా, వారు చనువును పెంచుకొని, వారి దగ్గరకు పోయిన నాయకులకు తగిన సలహాలు ఇస్తూ ఎంతో స్నేహంగా, ఆప్యాయంగా దగ్గరకు

తీసుకొని ముక్కుసూటిగా మాట్లాడి, ఏ కార్యక్రమమే కానీ, ఏ పని అయినా కానీ అవుతుందా, కాదా అని చెప్పే వ్యక్తి. రైతు సమస్యలపట్ల అక్కడి ప్రజలను ఉత్తేజపరచి, చైతన్యపరిచే నాయకుడు మాకు లేకపోవడం చాలా దురదృష్టకరంగా భావిస్తూ, వారు లేనిలోటు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మనవిచేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మహిపాల్‌రెడ్డిగారు రాజకీయాల కంటే ముందు విద్యార్థి దశనుంచే నాకు తెలిసిన వ్యక్తి. విద్యార్థి దశలో మాకు సీనియర్ నాయకుడిగా అప్పటికప్పుడు మాకు సలహాలు ఇచ్చే వ్యక్తి. అనుకోకుండా అన్నగారు పార్టీపెట్టిన తరువాత మొదటి సమితి ప్రెసిడెంట్‌గా ఆయన నిజాం కళాశాలలో జరిగిన మహానాడులో నేను ఇందులో చేరుతున్నానని చెప్పినప్పుడు మేమందరం సంతోషించాము. అంచెలంచెలుగా ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా, మంత్రిగా, ఆ శాఖకు ఎంతో సేవచేసిన వ్యక్తి. ముఖ్యంగా పరిసర ప్రాంతాల పైన, వాతావరణ కాలుష్యంపైన వారికి నిర్దిష్టమైన అభిప్రాయాలు ఉండేవి. మేడ్చల్ నియోజకవర్గంలో ఒక నర్సరీని ఏర్పాటుచేసి ఆదర్శప్రాయమైన అడవుల పెంపకానికి సంబంధించిన నర్సరీగా వారు చేసి మమ్ములను, అన్నగారిని కూడా ఈ నర్సరీకి తీసుకొని వెళ్ళి చూపించారు. ఈ రాష్ట్రంలో ఇలాంటి గొప్ప నర్సరీలను ఏర్పాటుచేస్తే హైదరాబాద్ చుట్టుపట్ల ఉండే వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని ఎన్నో సార్లు చెప్పడం జరిగింది. అలాంటి వ్యక్తి అనుకోకుండా చిన్న వయస్సులోనే అకాల మరణం చెందడం ముఖ్యంగా మా అందరికి బాధ కలిగింది. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా ప్రజలకు వారు లేనిలోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నదని మనవిచేస్తున్నాను. ఆయన మరణ వార్త వినడంతోటే అన్నగారు, మేమందరం అక్కడకు వెళ్ళడం జరిగింది. ఏది ఏమి అయినా వారు లేనిలోటు మా పార్టీకి తీరనిలోటు. పార్టీకే కాదు, ప్రజాస్వామ్యంలో నమ్మకం ఉన్న వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజలందరికి లోటుగానే నేను భావిస్తున్నాను. చాలా కాలం నవ్వుతూ, నవ్విస్తూ, అందరితో కలిసి తిరిగిన వ్యక్తిగా ఈ సందర్భంలో వారిని స్మరించుకొంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ముఖ్యంగా ఇద్దరు చిన్న పిల్లలు – మొగ పిల్లలు ఉన్న వారికి, సానుభూతిని ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మహిపాల్‌రెడ్డిగారి మరణంపట్ల సానుభూతిని తెలియజేస్తూ గౌరవ సభా నాయకులు, ప్రతిపక్ష నాయకులు, ఇతర సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మహిపాల్‌రెడ్డిగారు గత శాసనసభలో అయిదు సంవత్సరాలు చాలా హుందాగా వ్యవహరించారు. మంత్రిగా, శాసనసభ్యుడిగా, పలుమార్లు ప్యానల్ స్పీకర్‌గా వ్యవహరించారు. ఆయన ఎంతో విషయ పరిజ్ఞానం కలిగిన వ్యక్తిగానేగాకుండా, చాలా సంస్కారం కలిగిన వ్యక్తిగా ఆయనతో మాట్లాడితే, పరిశీలిస్తే తెలుస్తుంది. జరిగిన చర్చల విషయాలలో సక్రమమా, అక్రమమా అని, బయట స్నేహపూర్వకంగా చర్చించిన సందర్భాలు ఉన్నాయి. సజ్జనులు ఇంత చిన్న వయస్సులోనే మరణించడం తెలుగుదేశం పార్టీకే కాదు, రాష్ట్రానికి కూడా తీరనిలోటని భావిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో మనం అందరం ఏకీభవిస్తూ, వారి ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిముషాలు మౌనం తెలుపుతూ నిలబడదాము.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించినది)

## (5) _ ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయిగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- గత శాసనసభలో ప్రతిపక్ష నాయకులు, శ్రీమతి జె. ఈశ్వరీబాయిగారు ఫైర్‌బ్రాండ్‌గా పేరు గాంచిన వ్యక్తి. వీరు 1967వ సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి 'ఇండిపెండెంట్ సభ్యులుగా ఎన్నిక అయ్యారు. తన జీవితాన్ని దళితుల అభివృద్ధికోసం అంకితం చేసిన నాయకురాలు. అంబేద్కర్ శతజయంతి జరుపుకుంటున్న ఈ సమయంలో, రాష్ట్రంలోని దళితుల ఉద్ధరణకు కృషిచేసిన ఈశ్వరీబాయిగారు మరణించిన విషయం విచారకరం. ఆమె ఆ రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకులలో ముఖ్యులు. ఆమె మృతి రాష్ట్రంలోని బలహీనవర్గాలకు తీరనిలోటు. శ్రీమతి ఈశ్వరీబాయి మృతిపట్ల ఈ సభ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తూ ఈ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, సోదరీమణి ఈశ్వరీబాయిగారి విషయం తెలుసుకున్నప్పుడు ఇది రాజకీయాలకు అంకితమయిన విషయంగా నా స్ఫూర్తికి తెచ్చుకుంటున్నాను. వారితో సోదరుడిగా నాకు ఉన్న సన్నిహితత్వం,

సమాదరణ విధానం ఎప్పుడూ గుండెలలో మెదులుతూ ఉండే మమకారంగా నాయొక్క గౌరవాన్ని వ్యక్తంచేస్తున్నాను. రాజకీయాలలో అడుగు పెట్టకముందు సారథీ స్టూడియోలో 'కలసి వుంటే కలదు సుఖం' అనే చిత్రానికి నటించడానికి వచ్చినప్పుడు గౌరవనీయురాలు ఈశ్వరీబాయిగారితో నాకు పరిచయం జరిగింది. అప్పుడు గీతారెడ్డిగారికి చిన్న వయస్సు. లంగాలు కట్టుకునే తరుణంలో -పరిచయం జరిగిందని మనవి చేస్తున్నాను. ఆ వయస్సులో ఉన్న తన బిడ్డ డాక్టర్ పదవిలో ఔన్నత్యాన్ని సంపాదించాలి, పేద, బలహీన వర్గాల వారికి పూర్తి సంక్షేమ విధానాన్ని అందివ్వాలని, అందుకు మీరు ఆశీర్వదించాలని, పూర్తిగా ఔన్నత్యాన్ని తన బిడ్డలో నేను చూసుకోగలగాలనే ఆశతో జీవించిన వ్యక్తిగా వారి అభ్యుదయ విధానం పట్ల నాకు ఉన్న గౌరవాన్ని మరొక్కసారి ప్రదర్శిస్తున్నాను. ఆమె రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకురాలిగా కేవలం షెడ్యూల్డ్ కులాల ఔన్నత్యానికి ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కలలుగన్న విధానానికి స్ఫూర్తికి అనుగుణంగా ఏ విధంగా అవమానించబడుతూ అట్టడుగున ఉంటూ అంటరాని వారిగా ఉన్న వారి సంక్షేమానికి కృషిచేస్తూ, ప్రత్యేకంగా ఏ విధంగా స్త్రీ సంక్షేమానికి కృషిచేసినదో కూడా అందరు గ్రహించవలసిన సత్యం. అందరి చేత ఆ విధమైన గౌరవాన్ని పొందిన వ్యక్తిగా తన కళ్లముందే తన బిడ్డ చిరంజీవి సౌభాగ్యవతి గీతారెడ్డి మంత్రిగా చూడగలిగి, ఆమెచేత తన యొక్క విధానానికి అనుగుణంగా సేవలు చేయించగలిగిన జీవిత సాధనం, సంకల్పాన్ని సిద్ధించిన ఒక మూర్తిగా వారిని నేను ప్రస్తుతిస్తున్నాను. వారి పట్ల నాకు ఉన్న గౌరవభావాన్ని, సోదరభావాన్ని వ్యక్తం చేస్తున్నాను. కాబట్టి ఈ భావముతోనే ఇవాళ రాజకీయాలలోకి వచ్చారు. కాబట్టి చిరంజీవి సౌభాగ్యవతి గీతారెడ్డి కూడా వారి తల్లి అడుగుజాడలలో పూర్తిగా సమాజ శ్రేయస్సుకు అంకితం కాగలరని ఈనాటికి కూడా 42 సంవత్సరాలు సుమారుగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా అంటరాని వారుగా ఉన్న ఆ షెడ్యూల్డ్ కులాల వారికి సౌజన్యమూర్తి, సహాయకారిగా అభ్యుదయ పథగామిగా వ్యవహరించారని, వారికి మా తెలుగుదేశం పార్టీ తరఫున సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ, ఇలాంటి ఉత్తమ, ఆదర్శ విధానాలతో పండిన ఆ జీవితానికి పరమాత్ముడు శాశ్వత శాంతి చేకూర్చాలని హృదయపూర్వకంగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

1-5

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):-శ్రీమతి జె. ఈశ్వరీ బాయి శాసనసభ్యురాలిగా, అదేగాకుండా ఈ రాష్ట్ర దళిత సంఘ నాయకురాలిగా, రిపబ్లికన్ పార్టీ నిర్మాతగా, దానితోబాటు వామ పక్ష సదస్సు ఏర్పాటు చేయబడ్డ ఈ సందర్భంలో ఈ రాష్ట్రానికి వస్తున్న పరిస్థితులలో రాష్ట్రవ్యాపితంగా మారు మూల ప్రాంతాలలో ప్రచారోద్యమానికి వెళ్లిన సందర్భాలలో వారితో కలసివుండే అవకాశం లభించిన వాడిగా, ప్రధానంగా మా కరీంనగర్ జిల్లాలో కూడా ప్రధానమైన ఈ వామపక్ష సదస్సులో ఆమె వ్యక్తిగా, నిరాడంబర జీవిగా, నిజంగా ధైర్యంలో ఆమెకు ఆమె సాటిగా - నేను స్త్రీని అనే భయమేలేకుండా, తాను నమ్మిన దానిని తూచా తప్పకుండా ధైర్యంగా ముందుకు నడిచే నాయకురాలు. అలె నిరాడంబర్యానికి ఒక మచ్చుతునక అని చెప్పవచ్చు. ఆమె కుటుంబంలో శ్రీమతి గీతారెడ్డిగారిని ఎదిరించిన తీరు, ఆమె ఇవాళ మన మధ్యన - నిన్నటివరకు మంత్రిణిగా, ఇకముందు ఆమె అడుగుజాడలలోనే నడచే పద్ధతులల్లో కొనసాగవలసిన ఆ భావన కలిచే వ్యక్తిగా మన ముందు ఉన్న వాస్తవ పరిస్థితులను గమనించవచ్చు. అలాంటి ధైర్యశాలి ఇప్పుడు మన మధ్య లేకపోవడం నిజంగా ఒక లోటుగా భావించవలసిన అవసరం ఉన్నది. మా పార్టీ తరఫున వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, కీర్తిశేషురాలు శ్రీమతి ఈశ్వరీబాయిగారి గురించి సంతాపతీర్మానం మనం చర్చించేప్పుడు ఒక విషయాన్ని ప్రత్యేకంగా గమనించవలసి ఉంది. ఆమె ఎన్నడూ కూడా పదవిలో లేదు. ఆమె శాసనసభ సభ్యురాలుగా ఎన్నిక కాకముందు కూడా ప్రజా ఉద్యమాలలో పనిచేసింది. స్త్రీ ఉద్యమాలలో కూడా పనిచేసింది. ఆమె లక్ష్యం అధికారంలో ఉన్న పార్టీల నియంతృత్వాన్ని వ్యతిరేకించడం, ప్రజాస్వామ్య పద్ధతులను నెలకొల్పడం. దళితవర్గాల మీద జరుగుతున్న అన్యాయాలపై పోరాడడం, అగ్రవర్ణ దురహంకారాలను ప్రతిఘటించడం, ఆమె ప్రతి ఉద్యమానికి చాలా కృషిచేస్తూ వచ్చింది. ఆమె అకాల మరణం కష్టజీవుల ఉద్యమానికి తీరనిలోటు. అందులో స్త్రీజాతికి చాలా పెద్దలోటు. ఆమె స్త్రీని అనేటటువంటి భావన మనసులో లేకుండా పనిచేసిన వ్యక్తి. అలాంటి గొప్ప వ్యక్తి మృతిచెందడం చాలా బాధకరమైన విషయం. ఆమె మృతి పట్ల మా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూన్నాను. వారి కుటుంబానికి ఆమెపట్ల గౌరవంతో మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూన్నాను. ఇప్పటి ముఖ్యమంత్రిగారు ఆమె కూతురుకు తగిన స్థానంకల్పిస్తారని కూడా ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ 
సభ్యులు శ్రీమతి జె. ఈశ్వరీ
బాయిగారి మృతిపట్ల సంతాపము.

డా. శ్రీ పి. శంకరరావు (షాద్‌నగర్):- అధ్యక్షా, ఈశ్వరీ బాయిగారి గురించి రాష్ట్రంలో తెలియని రాజకీయవేత్తగాని, సామాన్య హరిజనుడుగాని లేడని చెప్పడంలో సందేహము లేదు. ఈశ్వరీబాయిగారు ఆల్ ఇండియా రిపబ్లికన్ పార్టీ ప్రెసిడెంట్‌గా, దళితవర్గాల నాయకురాలుగా ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవ చేశారు. ముఖ్యంగా బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటినరీ సెలబ్రేషన్ యియర్‌లో ఆమె లేకపోవడం మా దళితవర్గాల వారికి ఎంతో విచారంగా ఉంది. ఈశ్వరీబాయిగారు ఎన్నడూ, ఎప్పుడూ దళితులకు సేవచేశారు. ఆమె ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఉంటే ఈ పాటికి ఎంతో ఉన్నతమైన స్థానాలను అలంకరించి ఉండేవారు. ఆమె ప్రిన్సిపల్స్‌కు కట్టుబడి ఉండడం వలన మా దళితులయొక్క హృదయాలలో చిరకాలం ఉండిపోయారు. వారి మృతికి నా సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబసభ్యులకు, వారి కుమార్తె గీతారెడ్డిగారికి నా సానుభూతిని తెలియ జేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, స్వర్గస్థురాలైన ఈశ్వరీబాయిగారు రిపబ్లికన్ పార్టీయొక్క సంస్థాపకులుగా మన రాష్ట్రంలో ఒక్కరే ఎం.ఎల్.ఏ.గా ఉన్నప్పటికీ ఈ రోజు వరకు కూడా, పార్టీ సంస్థాగతంగా లేకపోయినప్పటికి కూడా ఆమె పెద్ద జాతీయ నాయకురాలుగా ప్రజల ముందు, ముఖ్యంగా దళితులయొక్క ఉన్నతికి, వారిపై జరుగుతున్న అన్యాయాలపట్ల నిరంతరం పోరాటం చేసినటువంటి మహావ్యక్తి. ఆమె యిప్పుడు శాసనసభలో ఉన్నా, లేకపోయినా ప్రతిపక్ష నాయకురాలుగా గీతారెడ్డిగారు మంత్రిణి అయిన తరువాతనే మాకు సభలో కనిపించకుండా పోయారు. హైదరాబాద్ నగరంలో ఆమె ప్రతిపక్ష పార్టీలయొక్క సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆమె పార్టీ తరఫున ఉపన్యసించి పేదప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకొని ప్రజల తరఫున పోరాటం చేసిన శక్తివంతురాలు. ఆమె ఒక్కరే ఎంతో ధైర్యంగా పోరాటం సాగించి సాధించే ప్రయత్నం చేసేవారు. ఆమె బౌద్ధమతాన్ని స్వీకరించారు. ఒకసారి బౌద్ధనగర్ కాలనీ సమావేశంలో వారితో నేను పాల్గొనడం జరిగింది. ఆమె శ్రీ అంబేద్కర్‌గారి ఆశయాలకు తన జీవితం అంకితం చేసిన విషయాన్ని, దళితులకై ఆమె చేసిన సేవలను మనం గుర్తించుకోవాలి. స్త్రీలకు, పేదవర్గాలకు, ముఖ్యంగా పెద్ద పెద్ద సమావేశాలకే రావాలి. ఎక్కువ మంది జనం ఉంటేనే మాట్లాడాలి అనే అలవాటు ఆమెకు లేదు. తక్కువ మంది ఉన్నప్పటికి ఏరకంగా బహిరంగ సభలో మాట్లాడేదో ప్రజల సమావేశాలలోనూ అంత గట్టిగా మాట్లాడి, ప్రజలకు ధైర్యం తీసుకురావడానికి, ప్రభుత్వంతో పోరాటం సాగించి

నిరుపేద వర్గాలకు సేవచేసిన వ్యక్తి. ఆమె ఎన్నడూ అధికారం ఆకాంక్షించిన వ్యక్తికాదు. అటువంటి మహానాయకురాలు మన నుండి దూరం అయినందుకు, ముఖ్యంగా మాలాంటి యువకులకు ఆమెయొక్క ఆదర్శాలు ఎంతో శ్రద్ధతో స్వీకరించతగినవి. వారి మరణం వారి కుటుంబానికి, రిపబ్లికన్ పార్టీకి ఎంతో లోటు. వారు చనిపోయిన సందర్భంగా మా భారతీయ జనతా పార్టీ తరఫున వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మృత్యువు పేరిట మానవుడు ప్రకృతికి తలవంచక తప్పదు అనే విషయాన్ని తెలియజేస్తూ, తుదిశ్వాసను విడిచి, ఆమె కుటుంబాన్ని వదలివెళ్లినందున, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీమతి పి. శమంతకమణి (సింగనమల):- అధ్యక్షా, కీర్తిశేషురాలు శ్రీమతి ఈశ్వరీబాయిగారి మృతిపట్ల నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, పెద్దలైన ఈశ్వరీబాయిగారితో కొద్ది కాలం పరిచయం కేవలం ఆమె ఏకైక కుమార్తె నా తోటి శాసన సభ సభ్యురాలు, సోదరి గీతారెడ్డి ద్వారా పరిచయమై ఆమెతో కొద్దిసేపు కూర్చొని మాట్లాడటం కూడా జరిగింది. ఆ కొద్ది సమావేశంలోనే ఆమె మాకు తెలియజేసిన రాజకీయ విషయాలు విలువైనవి అని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. కష్టసాధ్యం అయినప్పటికి తన జీవితకాలంలో తాను ఎంచుకున్న రిపబ్లికన్ పార్టీలో చిట్టచివరి వరకు ఉంటూ శాసనసభా వ్యవహారాలలో ఆమె ప్రాతినిధ్యాన్ని సంతరింపుచేసుకొని హరిజన నాయకురాలుగా ఆమె ఉన్నారు. శ్రీ అంబెద్కర్ ఆశయాలను అనుసరించి, దళిత నాయకురాలుగా ఉంటూ, హరిజనులకు, మరి ముఖ్యంగా స్త్రీ, శిశుసంక్షేమ అభివృద్ధికి ఆమె ఎంతో పాటుపడుతూ కేవలం మాతృమూర్తిగా కాకుండా, తల్లి, తండ్రి, దైవం అమెఅయి తన ఏకైక పుత్రికను మంచి డాక్టరుగా చదివించి తీర్చిదిద్దడమే కాకుండా తనకంటూ రాజకీయ వారసురాలుగా ఆమెను, మంచి శాసనసభ్యురాలుగా, మంత్రిగా తీర్చిదిద్దుకోగలిగిన ప్రతిభ ఆమెలో చూపించుకొని తల్లిగా తన సార్థకతను తెలియజేశారు. అటువంటి ఆమె, ముఖ్యంగా హరిజన నాయకురాలుగా తలమానకమైనది. ఆమెయొక్క జీవితాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ నడచుకొంటే, ముఖ్యంగా రాజకీయరంగంలో అనేక విషయాలలో ఆమె మనకు ఆదర్శ ప్రాయంగా ఉండగలరు.

శ్రీ సి. దాసు ( సత్యవేడు):- అధ్యక్షా, ఈశ్వరీబాయిగారు తాను నమ్ముకున్న పార్టీకి, పార్టీలు మార్చకుండా అంకితం చెందిన వ్యక్తి. మహానుభావులు శ్రీ అంబెద్కర్‌గారు స్థాపించిన రిపబ్లికన్ పార్టీకి ఆమె సేవచేస్తూ, పార్టీలో అన్ని రంగాల్లో ఎంతో బాధ్యతగా ఆమె సేవచేసిన వ్యక్తి. పార్టీకంటే దళిత వర్గాలకు సేవచేసినటువంటి వ్యక్తి. ఆమె న్యాయానికి ఎంత సానుభూతో అన్యాయానికి అంత వ్యతిరేకి. ఇంతకు ముందు మన సభ్యులు చెప్పినట్లు ఆమె అన్యాయాన్ని ఓర్చుకునే వ్యక్తికాదు. టెర్రరిస్టు మాదిరిగా ఆమె సభలో ప్రవర్తించే వ్యక్తి. 1964లో కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది ఎరాడికేషన్ ఆఫ్ అన్‌టచబిలిటీ, అప్‌లిఫ్ట్‌మెంట్ ఆఫ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ గురించి స్టడీచేయడానికి ఏడుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించడం, ఆ కమిటీ దేశమంతటా పర్యటించి వివరాలు సేకరించి రిపోర్టు ఇవ్వమని అడగడం జరిగింది. ఆ కమిటీలో నేను కూడా సభ్యుడిగా ఉన్నాను. ఆ కమిటీలో సభ్యుడిగా ఉండి కమిటీతోపాటు నేను రాష్ట్రంలో పర్యటించినప్పుడు కమిటీముందు ఈశ్వరీబాయి ఎవిడెన్స్ ఇవ్వడం జరిగింది. తాము బౌద్ధమతంలో చేరినా తమను బేక్‌వర్డ్ కమ్యూనిటీలోనే చేర్చాలని ఆమె అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. మేము పుట్టింది హరిజన కులంలో, మేము బౌద్ధమతంలో చేరినప్పటికీ పుట్టింది హరిజన కులంలో కాబట్టి షెడ్యూల్డ్ కాస్టు వారికి అన్ని రంగాలలో ఏవిధమైన వసతులు కల్పిస్తున్నారో మాకు కూడా అవే వసతులు కల్పించాలని ఆమె మా కమిటీముందు సాక్ష్యం ఇవ్వడం జరిగింది. డాక్టర్ అంబేద్కర్‌కు కుడిచేయిలాంటి వ్యక్తి అయిన శ్రీ గైక్వాడ్ అనే వ్యక్తికూడా ఆ కమిటీలో ఉండడం జరిగింది. తాము బౌద్ధమతం స్వీకరించినా పుట్టింది హరిజన కులంలో కాబట్టి షెడ్యూల్డ్ కాస్టు వారికి ఏ వసతులు కల్పిస్తున్నారో తమకు కూడా అవే వసతులు కలుగజేయాలని ఆవిడే కమిటీని కోరితే ఆ విధంగానే మేము. రెకమెండ్ చేయడం, అందుకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం కూడా జరిగింది. ఆమె న్యాయాన్ని ఎంతగా ఓరుస్తుందో అన్యాయాన్ని కూడా అంత తీవ్రంగా ఎదరించే వ్యక్తి. ఆనాడు సభాపతిగా ఉన్న పిడతల రంగారెడ్డిగారు సభలో ఆమెను పిలవాల్సివచ్చినప్పుడు ఆమె పేరు పెట్టిపిలిచేవారు కాదు, ఆమె నియోజకవర్గం ఎల్లారెడ్డి నియోజకవర్గం, ఆమెను పిలవాల్సి వచ్చినప్పుడు నియోజకవర్గం పేరుతో అంటే ఎల్లారెడ్డి అని పిలిచేవారు. రంగారెడ్డిగారు ఆవిధంగా పిలిస్తే అందరం నవ్వేవారం, ఆమె కూడా నవ్వుకొనేది, లేచి మాట్లాడేది. ఆమె మనోస్థైర్యం,ధైర్యం మెచ్చుకోదగ్గవి. ఆమె ఈనాడు లేకపోవడం చాలా దురదృష్టం. ఆమె కేవలం దళితులకే కాదు, మహిళాలోకానికి కూడా ధైర్య, స్థైర్యాలను కల్పించిన వ్యక్తి; మహిళాలోకానికి ఆదర్శప్రాయురాలైన ఈశ్వరీబాయిగారు మరణించడం దురదృష్టకరం. వారి

కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, ఆమె ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ టి. వెంకయ్య (తాడికొండ):— అధ్యక్షా, కీర్తిశేషురాలు ఈశ్వరీబాయిగారు అంటే ఆంధ్రరాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీ — ఆంధ్రరాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీ అంటే ఈశ్వరీబాయి. అయితే దురదృష్టవశాత్తూ, చాలా కాలంగా అసెంబ్లీలో ఆమె వాక్కు వినిపించకుండాపోయింది. ఆమె ఏ పార్టీలో ఉన్నా బలహీనవర్గాల అభ్యున్నతికీ, వారి సంక్షేమంకోసం నిరంతరం పోరాడిన మహామనీషి. అలాంటి ఆమె ఈనాడు లేరు. పెద్దలు దాసుగారు చెప్పినట్లు ఆమె స్ఫురద్రూపి, అందకత్తె అయినప్పటికీ కమ్యూనిటీ మీదగాని, సిద్ధాంతాల మీదకాని ఆమెకు ఎంతో కమిట్‌మెంట్ ఉండేది. ఆ కమిట్‌మెంట్‌తోనే ఆమె ఆంధ్రరాష్ట్రంలో గెలుస్తామా, ఓడిపోతామా అన్న అంశాలతో సంబంధం లేకుండా బాబాసాహెబ్ అంబేడ్కర్ జెండాను మీదపెట్టుకొని, ఆయన సిద్ధాంతాలను దళిత వర్గాలలో ప్రచారం చేసుకొంటూ, ఆమె వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణాలో ఉన్నప్పటికీ ఎంతో ధైర్యంతో ఉండి, ఆమె అంత పెద్ద నాయకురాలు అయినప్పటికీ దళితులకు సేవచేసింది అంటే ఇంతకంటే ఆమె గురించి చెప్పనక్కరలేదు. అస్పృశ్యత తాండవిస్తున్న ఆ రోజులలో కూడా ధైర్యసాహసాలతో ముందుకుపోయి ఆమె దళితులకు సేవచేసిందనడంలో సందేహం లేదు. అదే విధంగా అసెంబ్లీలో కూర్చునప్పుడు దళితవర్గాల మీద విమర్శవచ్చినప్పుడు ఎంతో ధైర్యసాహసాలతో ఎదుర్కొనేది. అసెంబ్లీలో ఆమె ధైర్యం చూస్తుంటే ఆమె స్త్రీ అంటే లేడి అయినా సింహంలా గర్జించేది. ఆమె మరణంతో రాష్ట్రంలోని దళిత వర్గాలకు తీరనిలోటు ఏర్పడింది. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేయడం మా విధిగా భావిస్తూ దళితవర్గాల తరఫున వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాము.

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):— అధ్యక్షా, శ్రీమతి ఈశ్వరీబాయిగారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ పక్షాన శాసనసభ్యురాలిగా ఉన్నారు. వారు బాబాసాహెబ్ సిద్ధాంతాలకు, వారి స్ఫూర్తికి కట్టుబడి దళితులయొక్క సంక్షేమంకోసం ఎంతో కృషిచేశారని మనవిచేస్తున్నాను. వారు శాసనసభ్యురాలిగా వారియొక్క మెటాలిక్ వాయిస్‌తో ఎంతో నుంచి వక్తగా పేరుతెచ్చుకొన్నారు. ప్రతిపక్ష సభ్యురాలిగా, సమర్థవంతమైన ప్రతిపక్ష నాయకురాలిగా అప్పటి స్పీకర్‌గారి మన్ననలుగాని, ప్రతిపక్ష నాయకుల

మన్ననలుగాని, శాసనసభ్యులయొక్క మన్ననలుగాని పొంది యున్నారు. గత 50 సంవత్సరాలుగా నిరంతరం దళితుల సంక్షేమంకోసం, వారి హక్కుల పరిరక్షణకోసం ఈశ్వరీ బాయిగారు కృషిచేశారని చెప్పక తప్పదు. ఈరోజు వారి మరణం వారి కుమార్తెకేకాక, వారి కుటుంబ సభ్యులకేకాక, రాష్ట్రానికే తీరనిలోటు, వారి ఆత్మకు శాంతినిచేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకకొంటున్నాను.

శ్రీ పి.వి. రంగారావు (హనుమకొండ):- అధ్యక్షా, శ్రీమతి ఈశ్వరీబాయిగారు తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, పుచ్చలపల్లి సుందరయ్య, ఆరుట్ల కమలాదేవి - ఇలాంటి ఉన్నతమైన ప్రతిపక్ష నాయకుల కోవకు చెందినది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టవశాత్తూ ఈ మహా నాయకులు - ముఖ్యంగా మన రాష్ట్రంలో ద్వితీయ దశాబ్దంలో ఉన్న ప్రజాస్వామ్యానికి మంచి రూపాన్ని ఇవ్వగలిగారు. ప్రొద్దున ఒక పార్టీ, మధ్యాహ్నం ఒక పార్టీ, రాత్రి ఒక పార్టీ మార్చేవారిలా కాకుండా, అధికారంకోసం అర్రులుచాచ కుండా నిరంతర పోరాటం, జీవితాంతం అవిశ్రాంతంగా పోరాడిన ప్రముఖ ప్రతిపక్ష నాయకులలో శ్రీమతి ఈశ్వరీబాయి ఒకరు. దేశంలో రాంమనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ్, శ్యాంప్రసాద్ ముఖర్జీలు ఏవిధంగా ప్రతిపక్షంలో ఉండి ప్రజా స్వామ్యానికి పటిష్టతను చేకూర్చారో - వారి విమర్శలు వ్యక్తి గతంగా కాకుండా సిద్ధాంతపరంగా మాత్రమే పరిమితమై వారు ఉన్నత స్థాయికి ఏవిధంగా [illegible] - మన రాష్ట్రంలో కూడా శ్రీమతి ఈశ్వరీబాయి వ్యక్తిగతమైన ఇష్టాఅయిష్టాలను ప్రక్కకునెట్టి ప్రతిపక్ష స్థానానికి అనుక్షణం గౌరవ ప్రతిష్ట లను ఇనుమడింపజేయడానికి ప్రయత్నం చేసింది. శ్రీమతి ఈశ్వరీబాయి ఒక్క దళితవర్గాల అభ్యున్నతికి మాత్రమే పరిమిత మైందని నేను అనుకోవడంలేదు. మహిళలకు స్ఫూర్తిని ఇచ్చిన నాయకురాలిగా నా బాల్యంనుంచీ నాకు తెలుసు. బహుశా ఆవిడ బౌద్ధమతం తీసుకొన్న తరువాత తన కూతురు డాక్టర్ గీతారెడ్డి చేత అంతర్‌కళాశాలల నాటిక పోటీలలో గౌతమబుద్ధుడిగా నటింప జేయించడం జరిగింది. బహుశా అదే స్ఫూర్తిచేత డాక్టర్ గీతా రెడ్డిగారు తమ తల్లిగారి ఆదర్శాలను, ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఏమైనా జాతస్య: మరణం ధృవం. పుట్టిన ప్రతివారు మరణించక తప్పదు. మరణించడానికి ముందు అధికారపక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తన కర్తవ్యాన్ని ఎంతవరకు నిర్వర్తించారు, నీతినిజాయితీలతో ఎంతవరకు నిర్వర్తించారు

అనేది మాత్రమే చరిత్రవ్రాస్తుంది. అటువంటి ఉత్తమ కోవకు చెందిన శ్రీమతి ఈశ్వరీబాయిగారి మృతి ప్రతిపక్షానికే, అధికార పక్షానికి మాత్రమే కాకుండా మొత్తం ప్రజాస్వామ్యానికి లోటు అని నేను భావిస్తూ వారి కుటుంబసభ్యులకు నా హృదయ పూర్వకమైన సంతాపాన్ని అందజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఇ. విజయలక్ష్మి (విశాఖపట్నం-I):- అధ్యక్షా, కీర్తిశేషురాలు శ్రీమతి ఈశ్వరీబాయిగారు సికింద్రాబాదులో సామాన్యమైన కుటుంబంలో జన్మించారు. ఆమె రాజకీయ జీవితంలో 1952లో ప్రవేశించి మునిసిపల్ కౌన్సిలరుగాచేసి తరువాత 1967 నుండి 1978 వరకు శాసనసభ్యురాలుగా పని చేసారు. రిపబ్లికన్ పార్టీ అద్యక్షురాలుగానే కాకుండా అట్టడుగున ఉన్న వర్గాలకు ఎనలేని సేవచేసి అంతిమ శ్వాస విడిచేవరకు తన పార్టీకి అంకితమైనారు. ఆమె ఎన్నో కీలకమైన పదవులు నిర్వహించి తన కులానికి ఒక మణిపూసలాగ నిలిచారు. ఆమె ఏకైక కుమార్తె అయిన శ్రీమతి గీతారెడ్డి గారికి అన్ని రంగాలలోను ఎన్నో సలహాలు ఇచ్చి సమాజానికి మంచి పేరు తెచ్చేలాగ తీర్చిదిద్దారు. ఆమె ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగజేయాలని కోరుతూ వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన అద్యక్షులవారికి దన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారావమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, శ్రీమతి ఈశ్వరీబాయిగారి మరణం వారి కుటుంబానికే కాకుండా రాష్ట్ర మహిళాలోకానికే తీరనిలోటుగా నేను భావిస్తున్నాను. ఆమెతో నాకు పరిచయం లేకపోయినప్పటికీ ఆమె సేవల గురించి నేను అప్పుడప్పుడు వింటూ ఉండటం జరిగింది. ఆమె రెండు సార్లు ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలిగా ఎన్నికకావడం జరిగింది. ఆమె దళితవర్గాల నాయకురాలిగా పనిచేయడమే కాకుండా మహిళాసంక్షేమం కోసం అనేక సమస్యల మీద పోరాడినటువంటి వ్యక్తి. ఆమె ఎంతో గౌరవ భావంతో బౌద్ధమతం స్వీకరించినట్లు తెలుస్తున్నది. ఆపె బౌద్ధ మతం స్వీకరించడమంటే తత్వవేత్తగా ఆమెను నేను గౌరవిస్తున్నాను. ఒక స్త్రీ బౌద్ధమతాన్ని స్వీకరించడమంటే మానవత్వం గురించి ఆమె ఎంతో గొప్పగా ఆలోచించినట్లు తెలుస్తున్నది. ఆమె కుమార్తె శ్రీమతి గీతారెడ్డిగారు మంత్రిగా కూడా పనిచేసారు. ఆ సమయంలో నేను ఒకసారి గీతారెడ్డిగారి దగ్గరకు వెళ్లడం జరిగింది. అప్పుడు ఆమె చాలా వినయంతో, విధేయతతో పార్టీప్రమేయం లేకుండా నేను తెలుగుదేశం పార్టీ శాసనసభ్యురాలిని అయినా నా సమస్యను ఆలోచించి తక్షణమే

పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. శ్రీమతి ఈశ్వరీబాయి గారు ఆవిధంగా తన కుమార్తెను తర్ఫీదు చేసారని మనవి చేస్తున్నాను. స్త్రీలోకంలో అటువంటి మనిషి ఇంకొకరు ఈ శాసనసభకు రావాలని, ఆమె కుమార్తె శ్రీమతి గీతారెడ్డిగారు అటువంటి ప్రవీణత పొందాలని కోరుతూ శ్రీమతి గీతారెడ్డిగారికి, వారి కుటుంబసభ్యులకు నా సహానుభూతిని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జీ. అరుణ:- అధ్యక్షా, స్వర్గీయ శ్రీమతి ఈస్వరీబాయిగారి గురించి మా నాన్నగారిద్వారా విన్నాను. ఆమె యొక్క ధైర్యస్థైర్యాల గురించి, స్వతంత్ర భావాల గురించి వారు చెప్పగా విన్నాను. నేను ఒక పొలిటికల్ డిన్నరులో శ్రీమతి గీతారెడ్డిగారి ద్వారా శ్రీమతి ఈశ్వరీబాయిగారిని కలియడం జరిగింది. ఆమెకు 70 సంవత్సరాల వయస్సు ఉన్నా ఆ అద్భుత సౌందర్యాన్ని, ఆమె మాట్లాడే సరళత్వాన్ని చూసి నేను ఎంతో ముగ్ధురాలిని అయ్యాను. రాజకీయంగా ఒక మహిళ జీవితాన్ని సాధించాలంటే ఎంత కష్టనష్టాలతో కూడుకున్నదో అనుభవ పూర్వకంగా నాకు. తెలుసు. ఈ కాలంలో ఎంత మంది నాయకులు ఏమి చెప్పినా మహిళలకు ఉండే కష్టనష్టాలను ఎవరూ తీర్చలేకపోతున్నారు అనేది అందరూ ఒప్పుకోవలసిన సత్యం. 40 సంవత్సరాల క్రితం దళితవర్గాల నుంచి వచ్చిన మహిళ ఆ కమ్యూనిటీకే కాకుండా స్త్రీ లోకానికితలమానికంగా ఉండి ఉండి రిపబ్లికన పార్టీకి లీడర్‌షిప్‌వహించి ఎంతో పాటుపడ్డారు. మంత్రి పదవులు ఇస్తామని చెప్పినా వాటికోసం అర్రులు చాచ కుండా ఆ పార్టీ సిద్ధాంతాలకోసం పాటుపడటం మహిళలందరూ గర్వించ తగిన విషయం. నేను చిన్నప్పుడు చదివాను. శరత్‌గారు వ్రాసిన చరిత్రహీనులు అనే పుస్తకంలో వారు ఒక మాట చెప్పారు. అదేమిటంటే - ఒక అద్భుతమైన వ్యక్తి చనిపోయి నప్పుడు, నీ మనస్సుకు ఒక నిముషం అయినా సంతోషం కలిగించినప్పుడు ఎంత దూరం అయినా నీవు వెళ్లి రెండు కన్నీళ్లు, పిడికెడు మట్టివేసి నీ సంతాపాన్ని తెలియజేసుకోమని చదివాను. కాని నేను ఆ రెండూ చేయలేకపోయినప్పటికీ ఈ రోజు అంత మంచి మనిషి గురించి, ఒక మహిళా నాయకురాలు గురించి రెండు మాటలు చెప్పే అవకాశం నాకు లభించినందుకు, ఆమె స్ఫూర్తిని ఆమె ప్రతిరూపంలో ఈ శాసనసభకు శాసన సభ్యురాలిగా శ్రీమతి గీతారెడ్డిగారిని పంపించినందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. మా సహచరిణి, స్నేహితురాలు అయిన శ్రీమతి గీతారెడ్డిగారికి కలిగిన మాతృవియోగంలోని బాధను మా మాహిళలందరం పాలుపంచుకొంటున్నాము. నాకు

౨-ర్

ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. ఆంజనేయులు:- అధ్యక్షా, కీ.శే. శ్రీమతి జె. ఈశ్వరీబాయిగారు 1967 నుండి మాకు పరిచయంగా ఉన్నారు. గత రెండు పర్యాయాలు వారు ప్రస్తుతం నేను ప్రాతినిధ్యము వహిస్తున్న ఎల్లారెడ్డి నియోజకవర్గము నుండి ప్రాతినిధ్యమువహించారు. ఆనాడు ఈశ్వరీబాయిగారు అంటే రాష్ట్రములో ప్రతియొక్కరు కూడా ఎరిగిన వారే. ఆమె ఆనాడు వెనుకబడిన ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్రాతినిధ్యము వహిస్తున్నప్పుడు రాష్ట్రములో జరుగుతున్న అనేక సమస్యలను సమీక్షించి, వాటిలోని లోపాలను ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకొని రావడంలో ఆమెకు ఆమెయే సాటియనేది నిర్వివాదాంశము అంతేకాకుండా, ఈశ్వరీబాయిగారు ఒక మహిళా నాయకురాలు, దళితవర్గాలకు, రిపబ్లికన్ పార్టీకి నాయకురాలుగా ఉన్నప్పుడు, వారు చాలా ప్రాంతాల వారికి తెలుసు. ఈశ్వరిబాయిగారు ప్రతిపక్షములో ఉండి; ఏ ప్రాంతానికి చెందిన సమస్యలనైనా తాను తీసుకొని వాటిని పరిష్కరించు విషయంలో సంబంధిత మంత్రివర్యలతోనో లేదా అనధికార లేదా అధికారులతోనైన చర్చించి, అవి పరిష్కరింపబడే వరకు కూడా పట్టిన పట్టును వదలని దిట్టగా ఉండి వారు ముఖ్యంగా ఎల్లారెడ్డి నియోజకవర్గపు ప్రజలకు చేసిన సేవలను ఎవరూ మరువలేనివి. అటువంటి నాయకురాలు వారి నియోజకవర్గములో పది సంవత్సరాలుగా ఉండి, వారు అంతిమశ్వాస వదలేవరకు చివరి నిముషములో కూడా నాయకురాలిగా ఉంటూ, దళిత, హరిజన, గిరిజన పేదప్రజలపట్ల అత్యంత శ్రద్ధాసక్తులు చూపిస్తూ, వారి జీవితాన్ని ధన్యముచేసుకొన్నారు. అటువంటి నాయకురాలు మనకీనాడు లేకపోవడం చాలా విచారకరం. వారి తరఫున వారి కుటుంబసభ్యులుగా ఉన్న గజ్వేలు నియోజకవర్గం నుండి ఎన్నిఐయిన వారి కుమార్తె ఈ శాసనసభ్యురాలుగా, - గతములో మంత్రిగా ఉండినారు వారు వారి తల్లి ఏ ఆశయాలకు అయితే నిరంతరం పోరాటముచేశారో, ఆ ఆశయాల సిద్ధికోసము వారు కృషిచేస్తారని ఆశిస్తున్నాను. శోకార్తులైన వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Smt. Mary Ravindranath (Secunderabad):- Mr. Speaker Sir, on 24th February this year the people of my Constituency, as also the people of the State were plunged into grief on the demise of Mrs. J. Eswari Bai. All the

people of my Constituency i.e., Secunderabad have great regards for her because she was a Corporator in our Constituency for eveven years before she became M.L.A. from Yella-reddyguda. She is not only known to me as Mrs. Geetha Reddy's monther, but as a political leader. She has made a mark in her political career as one member from Republican Party, who is synonymous with the Party. Whenever any one remembers about the Republician Party, they were immediately reminded of Mrs. J. Eswari Bai. So, that was how she had made a mark of herself by her courage and tint of her work for the down-trodden people. Mrs. J. Eswari Bai is in the hearts of the people of the State. She was not only from my Constituency i.e. Secunderabad - she stood from Nizamabad too! After having a full political career she passed away after her brief illness - which has finally led her to take the natural course - which all of us have one day to do. At the same time, I will bring it to you that she was also burried at my Constituency that is at Bansilalpet burial grounds.

On behalf of the people of my Constituency, I convey my heart-felt grieveness and condolence to the berieved family. May her soul rest in peace.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- అధ్యక్షా, చాలా మంది మహిళలు ఈ రోజు ఈశ్వరిబాయిగారి మృతిపట్ల మాట్లాడారంటే, ఆమె తన జీవితాన్నే మహిళాభ్యున్నతికోసము అర్పించారనేది నిర్వివాదాంశము. దానివల్లనే ఇంత మంది మహిళలు మాట్లాడే అవకాశమెచ్చింది. ఈశ్వరిబాయిగారు నాకు ఇంతకు ముందు నుంచి కూడా అంటే వారి కుమార్తె గీతారెడ్డిగారు నాకు పరిచయం చేయడానికి ముందు కూడా బాగా తెలుసు; వేరే పార్టీ అయినప్పటికీ. వారు పార్టీతో నిమిత్తం లేకుండా ఇండిపెండెంటుగా గెలవడం గొప్ప విశేషం. పేద వర్గాలపై డాక్టర్ అంబేడ్కర్ ఆశలను, ఆశయాలను, ఆదర్శంగా తీసుకొని

ప్రేమాభిమానాలను చూపెడివారు ఆమె బౌద్ధమతము స్వీకరించి, బుద్ధుడిపట్ల ముఖవర్చస్సు కలిగి, డైనమిక్‌గా ఉండేవారు. వారు ప్రతిపక్షములో అసెంబ్లీలో కూర్చొని గట్టిగా మాట్లాడేవారు. బలహీనవర్గాల మహిళలకోసము ధైర్యంగా మాట్లాడేవారు. మంచి భక్తిపరురాలు ఈ మధ్య బ్రహ్మానంద రెడ్డిగారు బొంబాయికి ఆపరేషన్‌కొరకు తీసుకొనివెళ్లినప్పుడు నేను వారిని చూడటానికి వెళ్లాను. అదే సమయంలో బొంబాయి ఆసుపత్రిలో ఈశ్వరీబాయిగారున్నారు. అప్పటి పరిస్థితిలో వారు చాలా అనారోగ్యముతో చాలా నరకయాతనపడుతున్నారు. గీతారెడ్డిగారు ఆమె భర్తతో ఉండి వారికి కావలసిన వైద్య సహాయాన్నంతటిని ఒనగూర్చుతూ ఉండినారు. తరువాత ఈశ్వరీబాయిగారిని హైదరాబాదుకు తీసుకొని రావడం జరిగింది. హైదరాబాదులో అనేక మాసాలు వాంతులతో ఇబ్బందులు పడ్డారు. గీతారెడ్డిగారు డాక్టరు అయినప్పటికీ వారు చేయవలసిన వైద్య ప్రయత్నాలు చేసినప్పటికీ, ఫలితం లేకపోయింది. వారు మరణించినప్పుడు నేను చూడటానికి వెళ్లాను. ఈశ్వరీబాయిగారికి గీతారెడ్డిగారు ఒకతే కూతురు. తల్లినే కోల్పోయిన గీతారెడ్డిగారు .చిన్నప్పుడే తండ్రిని కోల్పోయారు. ఆ రోజు మేము గీతారెడ్డిగారిని ఓదార్చుతూ, ఆ రోజు అంతా ఉన్నాము. మరుసటి రోజు స్మశానానికి వెళ్లాను. రిపబ్లికన్ పార్టీకి ఇక్కడ ప్రాతినిధ్యము లేకున్నా వారి సంతాప సభకు ఇతర రాష్ట్రాల నుండి అనేక మంది పెద్దలు, కుర్రాళ్లు అనేక భాషలవాళ్లు వచ్చి ఏడ్వడం జరిగింది. దాన్నిబట్టి వారు ఎంత మంచివారో ఎంత మంచి నాయకురాలో అందరికి తెలుసు. గీతారెడ్డిగారు ఉచితంగా వైద్యసేవ చేసేవారు. వారు రెడ్‌క్రాస్ సొసైటీలో పనిచేయడమే కాకుండా, శాసనసభ్యురాలుగా, మంత్రిగా మంచిపేరు తెచ్చుకొన్నారు అలాగే మీరు కూడా తల్లి ఆశయాలను ఆదర్శవంతంగా తీసుకొని వారిత అడుగుజాడల్లో నడవండి మేము కూడా మీకు అండగా ఉంటాయని తోటి శాసనసభ్యురాలిగా గీతారెడ్డిగారికి ధైర్యము చెప్పడం జరిగింది. హరిజన కుటుంబంలో పుట్టిన మంచి ధైర్యస్తురాలు, వక్తకూడా. అందరికి గుర్తుంటుంది. బలహీనవర్గాలకు ఆమె మరణం తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతికలగాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఈశ్వరీబాయిగారి మరణంపట్ల ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానంతో మనమందరం ఏకీభవిస్తూ, అందరమూ నిలబడి రెండు నిముషాలు, వారి ఆత్మకు శాంతికలగాలని మౌనము పాటిద్దాం.

(సభ్యులందరూ నిలబడి రెండు నిముషాలు మౌనము పాటించారు)

## (6) _ ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అమృత్‌లాల్ శుక్లాగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి:— ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అమృతలాల్ శుక్లాగారు తెలంగాణా కమ్యూనిస్టు నాయకులలో ప్రథమశ్రేణులు. 1957వ సంవత్సరములో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం నుంచి ఎన్నికై ఈ సభ ద్వారా ఎంతో సేవచేసిన వ్యక్తి. మంచి హుందాతనం కలిగిన వ్యక్తి. సామాన్య ప్రజల గురించి పాటుపడిన వ్యక్తి. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అమృత్‌లాల్ శుక్లాగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేస్తున్నది. ఈ తీర్మానాన్ని సభ ముందుంచుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ప్రవేశపెట్టినటువంటి తీర్మా నంతో ఏకీభవిస్తూ వారి ఆత్మశాంతికి మనం రెండు నిముషాలు మౌనము పాటించుదాము.

(సభలోని సభ్యులందరు లేచి నిలుచుని రెండు నిముషాలు మౌనము వహించారు)

## (7) _ ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎన్.వి. జగన్నాథంగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎన్.వి. జగన్నాథంగారు హైదరాబాదు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎంతో సేవచేసి నారు. వారి మరణంపట్ల ఈ సభ సంతాపం తెలియచేస్తున్నది. వారు 1972వ సంవత్సరములో షాద్‌నగరు నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 12 సంవత్సరాలు శాసన మండలి సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రానికి ఎంతో సేవచేసిన వ్యక్తి. బలహీనవర్గాలకు నాయకుడు. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ యన్.వి. జగన్నాథం గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాము. ఈ తీర్మానాన్ని సభ ముందుంచుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ప్రవేశపెట్టినటువంటి తీర్మా నంతో ఏకీభవిస్తూ వారి ఆత్మశాంతికి మనం రెండు నిముషాలు మౌనము పాటించుదాము.

(సభలోని సభ్యులందరు లేచి నిలుచుని రెండు నిముషాలు మౌనము పాటించారు.)

## (8) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ శాసనసభ్యులు శ్రీ కోట ధనరాజుగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి:—అధ్యక్షా, తమరి అనుమతితో—ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కోట ధనరాజుగారు ఆచంట నియోజకవర్గం నుంచి 1978వ సంవత్సరములో శాసన సభ్యుడుగా ఎన్నికై 1983వ సంవత్సరము వరకు శాసన సభ్యుడుగా ఉన్నారు. వీరు దళిత నాయకుడు. బర్మానుంచి కాందిశీకుడుగా వచ్చి రాష్ట్రములో ప్రజాసేవలో పేరు తెచ్చుకున్న వ్యక్తి. వీరి మరణం కాంగ్రెసు పార్టీకి తీరనిలోటు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కోట ధనరాజుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది. ఈ తీర్మానాన్ని సభ ముందుంచుతున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ప్రవేశపెట్టినటువంటి తీర్మానంతో ఏకీభవిస్తూ వారి ఆత్మశాంతికి రెండు నిముషాలు మౌనము పాటించుదాము.

(సభ్యులందరూ లేచి నిలుచుని రెండు నిముషాలు మౌనము పాటించారు)

## (9) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ శాసనసభ్యులు శ్రీ పేట రామారావుగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్ర మాజీ శాసనసభ్యులు శ్రీ పేట రామారావుగారు కృష్ణా జిల్లా లోని తిరువూరు నియోజకవర్గం నుంచి ఆంధ్ర రాష్ట్ర శాసన సభలో 1952 నుంచి 54 వరకు ప్రాతినిధ్యం వహించారు. దళిత రైతాంగం కోసము, కమ్యూనిస్టు పార్టీ గురించి కృషిచేసిన వ్యక్తి. వారు ఫిబ్రవరి 15వ తేదీన మరణించారు. ఆంధ్ర రాష్ట్ర మాజీ శాసనసభ్యులు శ్రీ పేట రామారావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది. ఈ తీర్మానాన్ని సభ ముందుంచుతున్నాను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:—ప్రవేశపెట్టినటువంటి తీర్మానంతో ఏకీభవిస్తూ, వారి ఆత్మశాంతికి రెండు నిముషాలు మౌనము పాటించుదాము.

(సభ్యులందరూ లేచి నిలుచుని రెండు నిముషాలు మౌనము పాటించారు)

Mr. Deputy Speaker:- Now the House is adjourned to meet again at 8-30 A.M. tomorrow.

(The House then adjourned at 6-55 P.M. to to meet again at 8-30 A.M. on Thursday, the 14th March, 1991)